కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 10, ఆగస్టు 2026 16 పేజీలు



నో నెట్‌వర్క్ ... నో సిగ్నల్

సెల్‌టవర్ లేక ఏగ్లాస్పూర్ గ్రామస్తుల అవస్థలు

ఇల్లేక్కితేనే సెల్‌ఫోన్‌లో పనులు

ఇబ్బంది పడుతున్న రైతులు, ప్రభుత్వ ఉద్యోగులు

పట్టించుకోని అధికారులు



గిరిజన సంక్షేమానికి రూ.18 వేల కోట్లకు పైగా నిధులు

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మంత్రి అడ్లూరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి అడ్లూరి తెలిపారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో బంజారాహిల్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.18 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఇందులో విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మెరుగుపడేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. విద్యార్థులకు అందించే డైట్, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడంతో పాటు నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు త్వరలో మరింత మెరుగైన నాణ్యత కలిగిన కాస్ట్యూమ్స్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గిరిజన విద్యార్థుల పాఠశాల విద్యతోనే పరిమితం కాకుండా ఉన్నత విద్య,

గిరిజనుల విద్య, హక్కులు, సంస్కృతి పరిరక్షణకు

ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఆదివాసీ సమాజం చేసిన త్యాగాలను స్మరించుకుంటూ వారి హక్కులను కాపాడటంతో పాటు ఆత్మగౌరవం, విద్య, ఉపాధి, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని



పార్టీల మార్పు... నామినేటెడ్ పట్టు

పార్టీ అవసరం తీరాక... అధికార పార్టీలోకి జంపు

ఇదీ నేటి రాజకీయాల తీరు....

ఏళ్ల తరబడి జెండా మోసిన వారికి తిరిగి చాకిరే...

ఇక్కడ మాత్రం ఆ గుంట నక్కల జిమ్మిక్కులు చెల్లవు

చొప్పదండి,ప్రభాతవార్త:

నేటి రాజకీయాలు కలుషితం అయ్యాయి.. పార్టీ జెండా పట్టుకొని ఏళ్ల తరబడి పార్టీని, నాయకులను మోసి గెలిపిస్తే ... అవకాశవాద రాజకీయాల కోసం పార్టీలను మార్చడం పదవులను పొందడం... అనుభవించడం తీరా పార్టీ అధికారం కోల్పోవడం ఇక అంతే వేగంగా కొత్త పార్టీ అధికారంలోకి రాగానే నామినేటెడ్ పదవుల వేటకై పార్టీలను మార్చడం నేడు అనావాయితీగా మారింది. ఇది ఈ పార్టీ ఆ పార్టీ అని కాకుండా అన్ని పార్టీలలో ఈ తంతు కొనసాగుతూ వస్తూనే ఉంది. ఎక్కడో ఒక కాడ దీనికి పులిస్టాప్ పెట్టడం ఉంటుంది. ఈ పరిస్థితుల్లో ఆయా పార్టీలలో నిస్వార్థంగా పార్టీ జెండాను మోస్తూ, నాయకులను గెలిపిస్తు జేజేలు కొడుతూ గెలిచిన నాయకుల వెంబడి పదవుల కోసం ఆరాటపడుతుంటే వారు మాత్రం పదవులు అనుభవిస్తూ నామినేటెడ్ పదవుల్లోనైనా కనీసం కార్యకర్తలకు అవకాశాలు ఇవ్వాలన్న ధోరణిని విడమరిచి జంపు జలానిలను చేరదీస్తూ గుంట నక్కల జిత్తుల మారి వేషాలను అవగాహన చేసుకోక వారికి పదవులు అప్పనంగా కట్టబెట్టడం రాజకీయ వ్యవస్థలో



పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు

పెద్దపల్లిలో నూతన రేషన్ షాపు ప్రారంభం

బోనాల వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. ఆదివారం పెద్దవల్లి పట్టణంలోని శాంతినగర్ లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నూతన రేషన్ షాపును స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. అనంతరం ఆషాఢ మాస బోనాల పండుగ మహోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా ప్రధాన రోడ్డులో గల శ్రీ కల్యాణమస్తు షాపింగ్ మాల్ వారి

గిరిజనుల విద్య, హక్కులు, సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం

మొదటి పేజీ తరువాయి..

ఉన్నత చదువుల వరకు అత్యుత్తమంగా రాణించేలా ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి అన్నారు. రాష్ట్ర గిరిజన విద్యార్థులకు సంబంధించిన పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్ బకాయిల విడుదలకు చర్యలు తీసుకుంటామని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి ఇటీవల హామీ ఇచ్చారని తెలిపారు. గిరిజన హక్కులు, సంస్కృతి పరిరక్షణకు ప్రాధాన్యం గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ బీఎం సంతోష్ మాట్లాడుతూ, గిరిజనుల అటవీ హక్కుల పరిరక్షణ, విద్యాభివృద్ధి, గిరిజన సంస్కృతి-సంప్రదాయాల పరిరక్షణ, మహిళల గౌరవం, సాధికారత, ఆరోగ్యం, అభివృద్ధి వంటి అంశాలకు శాఖ ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందన్నారు. గిరిజనుల సాంప్రదాయ జ్ఞానం, జీవన విధానం, కళలు, భాషలు, ఆచారాలను భావితరాలకు అందించేందుకు గిళి। ఆధ్వర్యంలో సంస్కృతి పరిరక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. రిజర్వేషన్లతో గిరిజనుల అభివృద్ధి మాజీ ఎంపీ శ్రీ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ, సమతల ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి జిల్లాలో గిరిజన జనాభా ప్రాతిపదికన కనీసం ఒక శాసనసభ స్థానాన్ని కల్పించే దిశగా ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2014కు పూర్వం ఉన్న గిరిజన ఏజెన్సీ ప్రాంతాల వ్యవస్థను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాములు నాయక్ మాట్లాడుతూ, మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ హయాంలో లంబాడీలకు కల్పించిన రిజర్వేషన్ల వల్ల ఆ సమాజం విద్య, ఉద్యోగాలు, రాజకీయాలు తదితర రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. సామేల్ మాట్లాడుతూ, గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల హక్కులు, ప్రయోజనాలను కాపాడేందుకు గిరిజనేతరుల అక్రమ ప్రవేశం, భూముల ఆక్రమణ వంటి అంశాలపై కఠినమైన నియంత్రణ అవసరమన్నారు. సంప్రదాయ మూలాలను కాపాడుకోవాలిట్రికోర్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ, గిరిజన సమాజం వేల సంవత్సరాలుగా కాపాడుకుంటూ వస్తున్న సంప్రదాయాలు, ఆచారాలు, కళలు, భాషలు, జీవన విధానాల మూలాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ, గిరిజన సమాజంలో విద్య ద్వారానే శాశ్వతమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి గిరిజన కుటుంబం తమ పిల్లలను ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. సీతాలక్ష్మి మాట్లాడుతూ, ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాలను కేవలం నగరాలకే పరిమితం చేయకుండా గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, ఇతర పాఠశాలల్లో కూడా ఘనంగా నిర్వహించాలని సూచించారు. తద్వారా విద్యార్థులకు గిరిజన చరిత్ర, సంస్కృతి, వారసత్వంపై అవగాహన కల్పించవచ్చన్నారు. గిరిజన విద్యార్థులు స్పేస్ టెక్నాలజీ వంటి ఆధునిక రంగాల్లో కూడా ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయాలి మాజీ కేంద్ర మంత్రి, ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ, ఆదివాసీ దినోత్సవాన్ని ఒక కొత్త సంకల్పానికి ప్రారంభదినంగా భావించాలని అన్నారు. ఈ రోజునే వచ్చే ఏడాదికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని, దానిని విజయవంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు మరిన్ని జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. గిరిజన ప్రాంతాల్లో అర్హులైన కుటుంబాలకు మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తొమ్మిది మంది ప్రముఖులకు సన్మానం ఆదివాసీ సమాజం, గిరిజన సంక్షేమం, విద్య, సంస్కృతి, హక్కుల పరిరక్షణ తదితర రంగాల్లో విశిష్ట సేవలు అందించిన తొమ్మిది మంది ప్రముఖులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, కళాకారులు, ఉద్యోగులు, వివిధ గిరిజన సమాజాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పార్టీల మార్పు... నామినేటెడ్ పట్టు...

మొదటి పేజీ తరువాయి..

కొనసాగుతున్న దుష్ట పరిణామం. అయితే చొప్పదండి నియోజకవర్గం లో గత కొన్ని ఏళ్లుగా అనేక పార్టీల నుండి గెలిచిన ఎమ్మెల్యేలు నిస్వార్థమైన, కరడుగట్టిన కార్యకర్తలను పక్కకు పెడుతూ పదవుల కోసం పార్టీలు మారి కండువాలు కప్పుకున్న వారికి పదవులు ఇస్తూ అందలం ఎక్కించారన్న అపవాదులు నియోజకవర్గంలో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆ అనావాయితీకి స్వస్తి చెపుతూ నియోజకవర్గంలో తొలుత నామినేటెడ్ పదవుల భర్తీలో మార్కెట్ చైర్మన్ పదవులను పార్టీ జెండా మోసిన నిస్వార్థమైన కార్యకర్తలకు అవకాశమిచ్చి శభాష్ మేడిపల్లి సత్యం అని నియోజకవర్గ ప్రజల చేత మన్ననలు పొందారు. అలాగే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ ల విషయంలో కూడా చొప్పదండి, రామడుగు చైర్మన్ పదవులను కూడా పార్టీ జెండా మోసిన నిస్వార్థమైన కార్యకర్తలకి మరో అడుగు ముందుకేసి ఇవ్వడం నియోజకవర్గం వ్యాప్తంగా మేడిపల్లి సత్యం నామినేటెడ్ పదవుల్లో పార్టీ కోసం కష్టపడిన వారికే కట్టబెడుతూ ఉండడం తనను నమ్ముకొని గెలిపించిన కార్యకర్తలకు ఇస్తున్న నజరానా అంటూ నియోజకవర్గం అంతా పార్టీలకతీతంగా మేడిపల్లి సత్యం పట్ల సదాభిప్రాయం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో చొప్పదండి మండలంలో ఆర్నకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం విషయంలో పార్టీ మారిన వారికి, ముఖ్యంగా నేర చరిత్ర కలిగిన వారికి, పార్టీ కార్యకర్తలతో కలివిడిగా కొనసాగని, చిన్న గ్రామానికి చెందిన వ్యక్తికి ఇస్తారనే ప్రచారాన్ని కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. ముఖ్యంగా రూరల్ గ్రామాలలో ఆర్నకొండ గ్రామం మేజర్ పంచాయతీ అయినందున కాంగ్రెస్ కార్యకర్తలు పుష్కలంగా ఉన్నందున, పార్టీ కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉండే వారికే అవకాశం ఇచ్చినట్లయితే మరోసారి కార్యకర్తలకు న్యాయం జరిగినట్లు ఉంటుందన్న అభిప్రాయాన్ని కార్యకర్తలు ఎమ్మెల్యే వద్ద వ్యక్తం చేయలేని స్థితిలో ఉన్నారు. పదవులు పొంది మళ్లీ అధికార పార్టీ ఇతర పార్టీ వస్తే అందులోకి జంపు చేసే వారికి అవకాశం ఇచ్చినట్లయితే పార్టీకి నష్టం జరుగుతుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఏది ఏమైనప్పటికీ అలాంటి వారికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అవకాశం ఇవ్వరని, పార్టీ కోసం పనిచేసే వారికే అవకాశం ఇస్తారన్న అభిప్రాయంలో మెజార్టీ కార్యకర్తలు ఉన్నారు.

నో నెట్‌వర్క్... నో సిగ్నల్

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

సాంకేతిక వైపు ప్రపంచ మంత పరుగులు పెడుతుంటే, ఆ గ్రామం దూరంగా ఉంటుంది. డిజిటల్ యుగంలోనూ రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ఎగ్లాస్పూర్ గ్రామ ప్రజలు సెల్ ఫోన్ సిగ్నల్ కోసం ఇప్పటికీ గుట్టలే ఎక్కాల్సిన దుస్థితి నెలకొంది. గ్రామంలో సరైన మొబైల్ టవర్ లేకపోవడంతో ఏ నెట్ వర్క్ కూడా సరిగా పనిచేయడం లేదు. ఫోన్ మాట్లాడాలన్నా, ఇంటర్నెట్ ఉపయోగించాలన్నా గ్రామ శివారులోని ఎత్తైన ప్రదేశాలకు వెళ్లాల్సి వస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మారుమూల ప్రాంతమైన ఏగ్లాస్పూర్ పచ్చని చెట్లు ఎత్తైన గుట్టల మధ్యలో విశాలమైన వాతావరణంలో ఉంది. ఈ గ్రామంలో 700మంది జనాభా ఉన్నారు. ఈగ్రామం మండల కేంద్రానికి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అయితే ఈకాలంలో ప్రతి పనిని ఫోన్‌ద్వారానే చేస్తుండడంతో, సెల్‌ఫోన్ నెటవర్క్‌లేక నానా అవస్థలు పడుతున్నారు. రైతులకు, ప్రభుత్వ ఉద్యోగుల అవస్థలుడిజిటల్ సేవలన్నీ ఆన్‌లైన్‌కు మారిన ప్రస్తుత పరిస్థితుల్లో నెట్‌వర్క్ లేకపోవడం గ్రామ ప్రజలకు పెద్ద సమస్యగా మారింది. ఇక్కడున్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మిటమిల్స్, రోజువారి విద్యార్థుల సంఖ్యను సంబంధిత యాప్‌లో అప్‌లోడ్ చేయాలంటే నెటవర్క్‌సమస్య వెదిస్తోంది. సమయం దాటిన తర్వాత ఎంట్రీ చేస్తే వంట నిర్వహకులకు ప్రభుత్వం నుండి వచ్చే బిల్లులు రాకవడం లేదు. దీంతో నిత్యం కోనరావుపేట మండల కేంద్రానికి వెళ్లి యాప్‌లో ఆప్‌లోడ్ చేసి రావాల్సి వస్తుంది. ఇక కాంగ్రెస్ ప్రభుత్వ వచ్చిన తర్వాత యాప్‌లోనే ఎరువులు ఇస్తుండడంతో పెద్ద తలప్పిగా మారింది. ఎరువులు బుక్ చేసుకోవలాన్న, ఇతర వ్యవసాయ సేవలను వినియోగించుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక విద్యార్థుల ఆన్‌లైన్ చదువులు, యువత బ్యాంకింగ్, యూపీఐ లావాదేవీలు నిర్వహించుకోవడంలోనూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రధానంగా అనారోగ్యం, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు, 108 అంబులెన్స్ లేదా ఇతర సేవలకు సమాచారం ఇవ్వడం కూడా కష్టంగా మారుతోంది. సిగ్నల్ కోసం ఇళ్లపైకి, గుట్టలపైకి వెళ్లాల్సి రావడంతో విలువైన సమయం వృథా అవుతోండడంతో పాటు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో చిన్న, చిన్న పనులకైనా సమీప గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. టవర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి గ్రామంలో ఎక్కడా సరిగా మొబైల్ సిగ్నల్ అందకపోవడంతో గ్రామానికి సమీపంలోని ఎత్తైన ప్రదేశాలకు, వెళ్లి ఫోన్‌లో మాట్లాడటం, ఇంటర్నెట్ వినియోగించడం నిత్యకృత్యంగా మారింది. వర్షకాలంలో ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా ఉంటుంది. దీంతో గ్రామంలో సెల్‌టవర్ ఏర్పాటు చేసి నెట్‌వర్క్ సమస్యను శాశ్వతంగా పరిష్కారించాలని గ్రామస్థులు జిల్లా అధికారులు, టెలికాం సంస్థలు, ప్రజాప్రతినిధుల ను కోరుతున్నారు.

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

మొదటి పేజీ తరువాయి..

ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోనాల మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయక మోసం చేశారని, కానీ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన పేదలందరికీ నూతనంగా రేషన్ కార్డులు మంజూరు చేసి వారందరికీ సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలు సుఖంగా ఉన్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆషాఢ మాసంలో ఘనంగా నిర్వహించే బోనాల పండుగ మన సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. బోనాల పండుగను ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, నూగిల్ల మల్లయ్య, మొల్మూరి కమల్, కొమ్ము సుధాకర్, పస్తం లక్ష్మి, పూరెల్ల శైలజ, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదివాసీ సంస్కృతే.. ప్రకృతి జీవనానికి ప్రతిరూపం

అడవి.. ఆచారం.. ఆత్మీయతే వారి జీవన విధానం

స్వార్థం లేని సేవా గుణం.. సమష్టి జీవనమే బలం

పేన్ దేవతలపై అచంచల విశ్వాసం.. తరతరాలుగా ఆచారాల పరిరక్షణ

ఆదివాసీ కుటుంబాల ఉనికికి, ఆరోగ్యానికి, వ్యవసాయానికి పేన్ పండుగే భరోసా

భద్రాచలం, ఆగస్టు 9 (ప్రభాతవార్త)



అడవులు, గుట్టలు, చెట్లు, ప్రకృతితో మమేకమై జీవిస్తూ.. తరతరాలుగా తమ ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను కాపాడుకుంటున్న ఆదివాసీల జీవన విధానం సమాజానికి ఆదర్శమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన కోయ భాషలో చేసిన ప్రసంగం ఆదివాసీ జీవన విధానం, సంస్కృతి, సంప్ర దాయాల గొప్పతనాన్ని చాటిచెప్పింది. ప్రకృతితో మమేకమైన జీవనం.. అడవి, మేడు, చెట్లు, వాగులు, ఒర్రెలతో కలిసి మెలిసి జీవించే వారు ఆదివాసీలని పీవో పేర్కొన్నారు. కల్మషం లేని మనసు, స్వార్థం లేని సేవా గుణం, కష్టకాలంలో పక్కవారికి అండగా నిలిచే మానవత్వం వారి ప్రత్యేకతలన్నారు. పచ్చని ప్రకృతి ఒడిలో అడవితల్లిని ఆత్మబంధువుగా భావిస్తూ జీవించడం వారి జీవన విధానంలో అంతర్భాగమని వివరించారు. సమష్టి జీవనమే ఆదివాసీల బలం..అందరూ కలిసి జీవించడమే ఆదివాసీ సమాజానికి ఊపిరి అని రాహుల్ అన్నారు. సమానత్వం, సమైక్యత, సంఘజీవనానికి ఆదివాసీలు ప్రతీకలని పేర్కొన్నారు. పేన్ పండుగకు ప్రత్యేక స్థానం..ఆదివాసీల పవిత్ర ఆరాధ్య దైవమైన పేన్ (ఇలవేల్పు)కు వారి జీవనంలో ప్రత్యేక స్థానం ఉందని పీవో తెలిపారు. తరతరాల చరిత్ర, సంస్కృతి, సంపదకు పేన్ ఆరాధన ప్రతీకగా నిలుస్తోందన్నారు. ఆదివాసీలకు పేన్ అభయమిచ్చే రక్షకుడిగా, దిశానిర్దేశం చేసే మార్గదర్శిగా, సామాజిక చైతన్యానికి రథసారథిగా భావిస్తారని వివరించారు. ఆదివాసీ సంస్కృతి పరిరక్షణ అందరి బాధ్యత..ఆదివాసీల ఆత్మస్వచ్ఛత, శ్రద్ధ, నిష్ఠ, మహోన్నత సంస్కృతికి వారి ఆచార వ్యవహారాలే నిదర్శనమని రాహుల్ అన్నారు. ప్రకృతిని కాపాడుతూ, పూర్వీకుల నుంచి సంక్రమించిన సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

పేర్ల సవరణకూ పోరాటమేనా?

విజిలెన్స్ కేసులు.. మారుపేర్ల సమస్యలపై సింగరేణి కార్మికుల నిరసన

దీక్షకు బీజేపీ రామగుండం ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి మద్దతు

రికార్డుల్లో తప్పిదాల కారణంగా హక్కులు, ప్రయోజనాలు కోల్పోతున్నామంటున్న కార్మికులు

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని యాజమాన్యానికి డిమాండ్

గోదావరిఖని,ప్రభాత వార్త;

బొగ్గు ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్న సింగరేణి కార్మికులు.. తమ సొంత పేర్లలోని చిన్నపాటి తప్పిదాలను సరిచేయించుకోవడానికి సైతం పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందా? విజిలెన్స్ కేసులు, మారుపేర్ల సమస్యల పరిష్కారంలో జాప్యం కార్మికుల హక్కులు, ఉద్యోగ ప్రయోజనాలపై ప్రభావం చూపుతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ సమస్యల పరిష్కారం కోరుతూ జీఎం కార్యాలయం ఎదుట కార్మికులు చేపట్టిన నిరసన దీక్షకు బీజేపీ రామగుండం ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి మద్దతు తెలిపారు.

చిన్న సమస్య.. పెద్ద ప్రభావం

కార్మికుల సర్వీసు రికార్డుల్లో పేర్లకు సంబంధించిన మార్పులు, సవరణలు సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమేనని సంధ్యారాణి పేర్కొన్నారు. అయితే సింగరేణి కార్మికుల విషయంలో మాత్రం ఈ ప్రక్రియ క్లిష్టంగా మారిందని ఆరోపించారు. పేర్లలోని తేడాలు, మారుపేర్ల కారణంగా ఉద్యోగానికి సంబంధించిన కొన్ని ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.కార్మికులు అదనపు ప్రయోజనాలు కోరడం లేదని, తమకు చట్టబద్ధంగా, సంస్థ నిబంధనల ప్రకారం రావాల్సిన హక్కులను మాత్రమే కోరుతున్నారని అన్నారు. పేరులోని చిన్న పొరపాటు కారణంగా ఒక కార్మికుడి కుటుంబానికి సంబంధించిన భవిష్యత్ ప్రయోజనాలే ప్రభావితమయ్యే పరిస్థితి ఉంటే.. దాన్ని సాధారణ సమస్యగా చూడలేమన్నది ఆమె వాదన.

విజిలెన్స్ కేసులపై స్పష్టత ఎప్పుడు?

ఇక విజిలెన్స్ కేసులు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉండటం కూడా కార్మికుల్లో అసంతృప్తికి కారణమవుతోందని సంధ్యారాణి అన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రతి కార్మికుడిని ఒకే కోణంలో చూడకుండా.. కేసుల వారీగా నిష్పక్షపాతంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు.విచారణలో



వాస్తవాలు తేలిన తర్వాత అర్హత ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. కేసులు పెండింగ్‌లో ఉండటం వల్ల సంబంధిత కార్మికులపై పడే మానసిక, ఆర్థిక ప్రభావాన్ని కూడా యాజమాన్యం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

'హక్కులు అడుగుతున్నాం.. దయ కాదు'

"మా పేర్లను సరిచేయడం అంటే కేవలం రికార్డుల్లో మార్పు చేయడం కాదు.. మా గౌరవాన్ని, హక్కులను కాపాడటం. పేర్లలోని సమస్యల కారణంగా మా శ్రమకు రావాల్సిన ప్రయోజనాలను కోల్పోవాల్సిన పరిస్థితి ఎందుకు?" అని సంధ్యారాణి ప్రశ్నించారు.తరతరాలుగా సింగరేణి కోసం ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్న కార్మికుల సమస్యలను యాజమాన్యం సున్నితంగా పరిగణించాలని కోరారు. సింగరేణి గొప్పతనాన్ని చెప్పుకోవడంతో పాటు.. సంస్థను నిలబెట్టే కార్మికుల రోజువారీ సమస్యల పరిష్కారంపైనా దృష్టి పెట్టాలని సూచించారు. కార్మికుల సమస్యలపై సింగరేణి యాజమాన్యం వెంటనే చర్చలు జరిపి పరిష్కార మార్గం చూపాలని బీజేపీ నాయకురాలు డిమాండ్ చేశారు. అవసరమైతే సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కార్మికుల తరఫున పోరాడతామని హామీ ఇచ్చారు.కార్మికుల నిరసనకు బీజేపీ మద్దతు ప్రకటించడం ద్వారా ఈ అంశం కార్మిక సంఘాల పరిధి నుంచి రాజకీయ వేదికపైకి కూడా వచ్చినట్లయింది. అయితే సమస్య పరిష్కారానికి యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది? పెండింగ్ విజిలెన్స్ కేసులకు కాలపరిమితితో కూడిన పరిష్కారం చూపుతుందా? మారుపేర్ల సవరణకు సరళమైన విధానం అమలు చేస్తుందా? అన్నది ఇప్పుడు కీలకంగా మారింది.కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, బీఎంఎస్ నాయకుడు పెండెం సత్యనారాయణతో పాటు తడగొండ నరసన్న, అంకరి భరత్, పాకాల నరసింహారెడ్డి, బియ్యాల మహేందర్, అందే రాజ్‌కుమార్‌చారి, కొట్టే నరేష్, గంగరాజు, జూపూడి అమరేశ్వర్, కటికనేని రఘునాథ్, జక్కన బాలు, లింగాల శంకర్, ఆకునూరి తిరుమల, వెల్తూరి రాజయ్య, తోకల రాజు, ఏరుకొండ తిరుపతి, మీస వికాస్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

గొడ్డలితో కొడుకును చంపబోయిన తండ్రి అరెస్ట్

చందుర్తి సీఐ కె. రవీందర్

ప్రభాత వార్త కోనరావుపేట:



కోనరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కపేట గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. కన్న కొడుకే వేధిస్తుండటంతో తట్టుకోలేకపోయిన తండ్రి గొడ్డలితో నరికి చంపేందుకు యత్నించిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. రవీందర్ వెల్లడించారు.మల్కపేట గ్రామానికి చెందిన గుడిపేట రాఘవులు అలియాస్ రాఘవరెడ్డికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు. కొడుకు గుడిపేట రాజేందర్ ఎలాంటి పనిపాట చేయకుండా, అప్పులు తీర్చకుండా ప్రతిరోజూ తండ్రిని కొడుతూ, తీవ్రంగా వేధిస్తుండేవాడు. ఈ క్రమంలోనే శనివారం మధ్యాహ్నం ఫ్యాన్ విషయంలో తండ్రితో గొడవపడి రాజేందర్ దాడి చేశాడు.కొడుకు వేధింపులతో విసిగిపోయిన తండ్రి రాఘవరెడ్డి.. "వీడు బ్రతికి ఉంటే ఎప్పటికైనా నాకు ప్రమాదమే, నన్ను చంపేస్తాడు" అని భావించాడు. అదే రోజు సాయంత్రం ఇంట్లో నిద్రపోతున్న కొడుకు రాజేందర్‌పై గొడ్డలితో తలపై, ముఖంపై తీవ్రంగా నరికాడు. ఈ దాడిలో తీవ్ర గాయాలపాలైన రాజేందర్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్నాడు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని వేగంగా విచారణ జరిపిన పోలీసులు నిందితుడు గుడిపేట రాఘవరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రవీందర్ తెలిపారు. కేసు విచారణను వేగవంతంగా పూర్తి చేసిన కోనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డిని, స్టేషన్ సిబ్బందిని ఈ సందర్భంగా సీఐ ప్రత్యేకంగా అభినందించారు.

వికలాంగుడిపై దాడిలో ఇద్దరిపై కేసు నమోదు

ఎస్సై బి జగదీశ్వర్

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడైన కాశవేణి రాకేష్‌పై జరిగిన దాడిలో గ్రామానికి చెందిన వెంకటస్వామి, విజయ్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి జగదీశ్వర్ తెలిపారు. ఫిర్యాదు దారు, పోలీసుల కథనం మేరకు శుక్రవారం రోజున వెంకటస్వామి అను వ్యక్తి బాధిత కాశవేణి రాకేష్ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి, అసభ్యకరమైన పదజాలంతో దూషించి, ఛాతిపై చేతితో కొట్టినట్లు ఆరోపించారన్నారు. ఈ ఘటనలో విజయ్ అనే మరో వ్యక్తి కూడా బాధితుడి ఇంటికి వచ్చి నేరం చేయడం లో వెంకటస్వామికి సహకరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.అదేవిధంగా అంగ వైకల్యం కలిగిన రాకేష్‌ను ఉద్దేశించి వ్యక్తి గతంగా లక్ష్యంగా చేసుకొని, అవమానిస్తూ, నేర పూరితంగా బెదిరిస్తూ సందేశాలు గ్రామ వాట్సప్ సమూహంలో పోస్ట్ చేసినట్లు ఫిర్యాదులో ఆరోపించారు.ఈ ఘటనపై కాశవేణి రాకేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహితలోని 329(4), 115(2), 292, 351(2) సెక్షన్లతో పాటు 3(5)ను అనుసంధానిస్తూ, దివ్యాంగుల హక్కుల చట్టంలోని సెక్షన్ 92(బి) కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. తనపై దాడి చేసిన వెంకటస్వామి నుంచి తనకు ప్రాణభయం ఉందని బాధితుడు రాకేష్ పేర్కొంటూ, తనకు రక్షణ కల్పించడంతో పాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను ఫిర్యాదు లో కోరారు.

లైంగిక దాడికి పాల్పడ్డ వ్యక్తిపై కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలము గంగారం గ్రామానికి చెందిన ఓ మహిళ ను అదే గ్రామానికి చెందిన జక్కుల సంపత్ అనే వ్యక్తి గత కొద్ది రోజులుగా వెంబడిస్తూ, వేధిస్తూ ఆదివారం లైంగిక దాడికి పాల్పడినందున బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై ఆవుల తిరుపతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

శాంతి భద్రతల పరి రక్షణకే కార్డన్ సెర్చ్

మంథని సిఐ బుద్దే స్వామి

రామగిరి ప్రభాతవార్త:



శాంతి భద్రతలను పరిరక్షించేందుకే గ్రామాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని, గ్రామాలలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే సమాచారం అందించాలని మంథని సీఐ బుద్దె స్వామి అన్నారు. ఆదివారం రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజాపూర్ గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించి ప్రజలకు నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ బుద్దె స్వామి మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైన అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎవరు కూడ అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వరాదని సూచించారు. అనంతరం వాహనాల తనిఖీ చేసి నంబర్ ప్లేట్‌లేని, సరైన పత్రాలు లేని 9 వాహనాలు గుర్తించి సీజ్ చేశారు. సైబర్ క్రైం, గంజాయి నియంత్రణ, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, ట్రాఫిక్‌రూల్స్, కొత్త చట్టాల పై అవగాహన, మూఢ నమ్మకాల గురించి స్థానిక ప్రజలకు వివరించారు. సైబర్ క్రైమ్ బాధితులు 1930 టోల్ ఫ్రీనెంబర్ ను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు ఐక్యమత్యంగా ఉంటూ శాంతియుతంగా మెలగాలని, అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి,ముత్తారం ఎస్సై లు తాడవేని శ్రీనివాస్, రవి కుమార్,సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య, ఉప సర్పంచ్ కలవేన శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

జాబితాపూర్‌లో కత్తిపోట్లు..యువకుడికి గాయాలు!

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ గ్రామంలో శనివారం రాత్రి కత్తితో దాడి ఘటన కలకలం రేపింది.గ్రామానికి చెందిన బత్తిని సంతోష్ తన ఇంటి సమీపంలో ఉండగా ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో దాడి చేసినట్లు సమాచారం.ఈ ఘటనలో సంతోష్ కుడి చేతికి గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న వెంటనే బ్లూకోర్ట్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన సంతోష్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.దాడికి గల కారణాలు,నిందితుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

అర్చకుడికి అర్చక సంఘం ఆర్థిక సహాయం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

అనారోగ్యంతో బాధపడుతున్న అర్చకుడికి జగిత్యాల జిల్లా ధూపదీప నైవేద్య అర్చకులు మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు.జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పూజారి ఏటూరి ఆంజనేయాచారి కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు.విషయం తెలుసుకున్న అర్చక సంఘం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి,ఆదివారం తాటిపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు 35, వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో తాటిపల్లి గ్రామ సర్పంచ్ బొలిశెట్టి గంగారెడ్డి,మాజీ సర్పంచ్ నాడెం శంకర్,జగిత్యాల పట్టణ బీజేపీ అధ్యక్షుడు కొక్కు గంగాధర్,నాయకుడు వెంకటేశంలతో పాటు ధూపదీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ ఎన్.మహేంద్ర, కార్యదర్శి దేశ్‌ముఖ్ ఫణీంద్రశర్మ,కోశాధికారి చెరుకు శ్యామ్‌శర్మ,జగిత్యాల రూరల్ అధ్యక్షుడు రాధాకృష్ణశర్మ,ప్రతినిధులు కొలిచాల రఘుపతి శర్మ,మోతే వినయ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంజనేయాచారి త్వరగా కోలుకోవాలని,మళ్లీ స్వామివారి సేవలో పాల్గొనాలని పలువురు ఆకాంక్షించారు.



సోషల్ మీడియా లో బాధ్యతగా వ్యవహరించాలి

-వాట్సాప్ గ్రూపుల్లో అసభ్య, తప్పుడు పోస్టులు చేస్తే చర్యలు తప్పవు
-మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి హెచ్చరిక
భీమారం / మేడిపల్లి, ప్రభాతవార్త:



మేడిపల్లి, భీమారం మండలాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువత సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని మేడిపల్లి ఎస్ఐ ఎం. శ్రీధర్‌రెడ్డి సూచించారు.వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారం, పుకార్లు, అవమానకరమైన పోస్టులు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం లేదా వాటిని ఫార్వర్డ్ చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాట్సాప్ గ్రూపుల్లో అనవసరమైన చాటింగ్, వ్యక్తిగత దూషణలు, బెదిరింపులు, అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. ముఖ్యంగా రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలకు సంబంధించిన అంశాలపై సోషల్ మీడియాలో చర్చించే సమయంలో సంయమనం పాటించాలని తెలిపారు. ఎవరైనా వ్యక్తి ప్రతిష్టకు భంగం కలిగించేలా తప్పుడు, అవమానకరమైన లేదా నిరాధారమైన సమాచారాన్ని ప్రచారం చేయడం, అలాగే వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు, కుటుంబ వివరాలు వంటి వ్యక్తిగత సమాచారాన్ని అనుమతి లేకుండా సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం లేదా ఇతరులకు పంపడం వంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు. తెలియని వార్తలు, పుకార్లు, రెచ్చగొట్టే సందేశాలు నిజానిజాలు తెలుసుకోకుండా ఇతరులకు ఫార్వర్డ్ చేయకూడదన్నారు. **"ఫార్వర్డ్ మాత్రమే చేశాను.నాకు ఏమీ కాదు"** అని భావించవద్దని, చట్ట విరుద్ధమైన కంటెంట్‌ను పంపిన వ్యక్తితో పాటు, పరిస్థితులను బట్టి గ్రూప్ నిర్వాహకుల బాధ్యత కూడా పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఎస్ఐ స్పష్టం చేశారు. సోషల్ మీడియా ద్వారా ప్రజా శాంతి, సామాజిక సామరస్యానికి భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండి, సమాజంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

నూతన పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణ

కోరుట్ల టౌన్,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నూతన పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టగా తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో ఆదివారం కాంగ్రెస్‌పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్లతో కలిసి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ నూతన ఆసరా సామాజిక భద్రత పెన్షన్ దరఖాస్తు చేసుకొనుటకు ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, వయస్సు ధ్రువీకరణ పత్రము, బ్యాంకు, పాస్పోర్ట్ జిరాక్స్, పాస్పోర్ట్ సైజ్‌ఫోటో వర్గాన్ని బట్టి కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రం సమర్పించాలన్నారు.వితంతు పెన్షన్ అయితే భర్త ధ్రువీకరణ పత్రం, దివ్యాంగుల పెన్షన్ అయితే సదరం సర్టిఫికెట్, గీత చేనేత కార్మికులు అయితే సంబంధిత సొసైటీ సభ్యత్వ ధ్రువీకరణ పత్రం తో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా తప్పకుండా పెన్షన్ వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహిద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం,నాయకులు ఎడ్ల రమేష్,వాసిద్,కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు,కార్యకర్తలు, పెన్షన్ దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

బోనాల పండుగ వేడుకలు

బోనం ఎత్తుకున్న చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్
కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు
కోరుట్ల,ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణ బాలాజీ రోడ్లో గల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యం లో ఆదివారం పోచమ్మ బోనాల పండుగ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులు బోనం ఎత్తుకొని పట్టణ పురవీధుల గుండా తప్పు తప్పులు పోతరాజుల విన్యాసాల మధ్య ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాన్ని నైవేద్యంగా సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆ అమ్మవారి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కృషి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్ చిట్యాల లక్ష్మీనారాయణ, నాయకులు కడకుంట్ల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు,కార్యకర్తలు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

షేకేము ప్రార్థన మందిరం ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో ఆదివారం క్రైస్తవ పాస్టర్ మనోహర్ బాబు షేకేము ప్రార్థన మందిరాన్ని పాస్టర్ మనోహర్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ అన్ని మతాలు సమానమైనవని, అన్ని మతాలు బోధించేసారా ఒక్కటేనని ప్రజలందరూ కలిసిమెలిసి సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నారన్నారు. అనంతరం చర్చి నిర్వాహకులు కాంగ్రెస్‌పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ షాహిద్ లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్ శోగ్రాఫి, కో ఆప్షన్ సభ్యులు జిల్లా క్రైస్తవ సంఘం ప్రధాన కార్యదర్శి బొద్దూరి సతీష్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, ఆనంద్, విజయ్,శ్రావణ్ దాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు .

గోరింటాకు వేడుకలు

మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత
కోరుట్ల,ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత, బ్రాహ్మణ మహిళలు చైర్పర్సన్ కు గోరింటాకు పెట్టి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



అంగరంగ వైభవంగా ముత్యాల పోచమ్మకు బోనాలు

కోరుట్ల టౌన్,ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణం లో ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా ముత్యాల పోచమ్మకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మాదిగ యువజన సంఘం ఆధ్వర్యంలో బోనాలు తీసి నైవేద్యం సమర్పించారు. డప్పు చప్పులతో పోతరాజుల విన్యాసాలతో అంబేద్కర్ నగర్ నుండి ప్రారంభమైన మహిళల బోనాల ర్యాలీ అత్యంత భక్తిశ్రద్ధలతో కాలువ గడ్డమీదుగా ఇందిరా రోడ్డు నుండి ముత్యాల పోచమ్మ వరకు భక్తిశ్రద్ధలతో బోనాలను తీసుకొనిపోయి నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ కుల సంఘ నాయకులు ఎమ్మార్పీఎస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కుల సంఘ అధ్యక్షులు, చెట్టు పెళ్లి లక్ష్మణ్, ఎం ఎల్ ఎఫ్, కోరుట్ల నాయకులు చిట్యాల లచ్చయ్య, యాటం కృష్ణంరాజు, చిట్యాల కిరణ్, దొబ్బల శేఖర్, బాపురపు వెంకట్, వంక రామదాస్, బొల్లె రమేష్, బలవంతుల సురేష్, కండ్ల పెళ్లి లడ్డు, చిట్యాల ధర్మయ్య, బొల్లె వినోద్, తాళ్లపల్లి రవి, బొమ్మెన కిషోర్, శనిగారపు సురేష్, చిట్యాల మహేష్, వంక సాయికుమార్, వంక ప్రశాంత్ కండ్లపెల్లి కళ్యాణ్, తెడ్డు కళ్యాణ్, వంక సాయి కుమార్, బంగారి రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి సేవా కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన భక్తులు

మేడిపల్లి, ప్రభాతవార్త :



శ్రీభగవాన్‌సత్యసాయి "ప్రేమతరు" కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన సేవా కార్యక్రమంలో ఆదివారం సుమారు 40 మొక్కలను నాటారు. స్వామి ఆదేశాల మేరకు పచ్చదనం పెంపొందించాలనే ఉద్దేశంతో, నాటినట్లు భవిష్యత్ తరాల కు ఉప యోగపడేలా తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి కన్వీనర్ వడ్లగట్టు గణేశం, యూత్ కోఆర్డినేటర్ శ్రీ గాదె రత్నాకర్ చారి,భక్తులు నారాయణ, వెంకటస్వామి, మహేష్, సేవాదళ్ సభ్యులు తదిత రులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామంగా స్తంభం పల్లి ని తీర్చి దిద్దుతా

- స్తంభం పెళ్లి గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్
బోయిన్ పల్లి,ఆగస్టు9,ప్రభాతవార్త:



బోయిన్‌పల్లి మండలం లోని స్తంభంపల్లి గ్రామం లో జలసిరి కార్యక్రమం లో భాగంగా విస్తృతంగా బోర్ రీఛార్జ్, ఇంకుడు గుంతల పనులు చేపడుతు న్నట్లు స్తంభంపల్లి గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్‌గౌడ్ తెలిపారు. స్తంభం పల్లి గ్రామా న్ని ఉత్తమగ్రామం గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పాలకవర్గం తో సమన్వయం చేసుకుంటూ నిరంతరం ప్రజల భాగస్వామ్యంతో ముందుకు వెళ్తానని తెలిపారు.

ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

సిపిఐ మండల కార్యదర్శి కోడం స్వామి

ఓదెల,ప్రభాతవార్త:



భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆగస్టు 10 నుండి 13వ తేదీ వరకు సిపిఐ పార్టీ పెద్దపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్న సందర్భంగా ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కోడం స్వామి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెల్ల దొరల కాలంలోనే పురుడు పోసుకొని సంపూర్ణ స్వాతంత్రం కోసం పిలుపునిచ్చిన దేశవ్యాప్తంగా అనేక సంస్థానాల్లో జాగిర్దారులు జమీందారులకు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం బానిసత్వ విముక్తి కోసం పోరాడింది నిజాం నిరాకుష పాలన అంతం కావాలని ప్రపంచ ప్రఖ్యాతి రైతంగ సాయుధ పోరాటం జరిపి వేలాదిమంది అమరులైనారన్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో స్వతంత్ర సమరయోధులు. బద్దం ఎల్లారెడ్డి అన్న బేరి ప్రభాకర్ రావు చూపిన ఎర్రబాటలో మన పెద్దపల్లి తాలూకా కూడా నడిచింది అని త్యాగదనులు గట్టెపల్లి మురళి సాదుల నంబయ్య ఎల్ ముత్తయ్య తదితరుల నాయకత్వం వహించారు సింగరేణి బొగ్గు గనులలో గోదావరిఖనిలో ప్రారంభమైన నాటి నుండి అమరజీవి మాదిరెడ్డి భాస్కరరావు వ్యవస్థాపకులుగా ఏఐటియుసి కార్మిక సంఘం ఏర్పాటు 65 ఏళ్లుగా విశేషాలు కృషి సలుపుతున్నది అనేక ప్రజా ఉద్యమాలకు ఊపిరిచ్చి నిలుస్తున్నదే భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు సిపిఐ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో జాతీయ పార్టీగా ప్రముఖ పాత్ర వహించిందని ఈ పరిస్థితిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రజా చైతన్య యాత్రతో జనాన్ని జాగృతం చేయాలని తలపెట్టింది నేడు మనువాద మతోన్మాద ఆర్ఎస్ఎస్ ఆదేశాలతో నడుస్తున్న బిజెపి పరిపాలనలో ప్రజాస్వామ్యం అపహస్యం అవుతున్నదని నియంతృత్వ దూరంలో పెరుగుతున్నాయి ప్రధాని విదేశీ పర్యటనలు ఎక్కువ స్వదేశానికి ఒరిగింది తక్కువ అని ఆయన దుయ్యబట్టారు ఈ సందర్భంగా ఆగస్టు 10న పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లో ప్రారంభమై ప్రజా చైతన్య యాత్ర ప్రారంభమై ఓదెల మండలానికి చేరుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి. మరియు రాష్ట్ర ప్రధాన కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కలవేణి శంకర్ పాల్గొంటున్నారని ఈ కార్యక్రమంలో కవులు కళాకారులు సిపిఐ పార్టీ అభిమానులు పార్టీ అనుబంధ సంఘ నాయకులు భారీ ఎత్తున పాల్గొని ఈ విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కోడం స్వామి అన్నారు

కోయగూడెం ఓసీ3
ప్రైవేటు పరం నుంచి విముక్తి

అరబిందో ఫార్మా టెండర్ రద్దుపై సీఐటీయూ హర్షం



గోదావరిఖని, ప్రభాతవార్త: కోయగూడెం ఓసీ3 బొగ్గు బ్లాక్‌ను అరబిందో ఫార్మా సంస్థకు కేటాయించిన టెండర్‌ను రద్దు చేయడాన్ని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ స్వాగతించింది. ఈ బ్లాక్‌ను తిరిగి టెండర్‌కు పిలిచే పక్షంలో మణుగూరు డీప్‌సైడ్ బ్లాక్ తరహాలో సింగరేణి సంస్థే దక్కించుకునేలా అన్ని కార్మిక సంఘాలు, సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం సమష్టిగా కృషి చేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మంద నరసింహారావు కోరారు.

1/70 చట్టం పరిధిలో బ్లాక్.. కేసు కూడా పెండింగ్

కోయగూడెం ఓసీ3 బ్లాక్‌ను నాలుగేళ్ల క్రితం టెండర్‌లో అరబిందో ఫార్మా సంస్థ దక్కించుకుందని నరసింహారావు తెలిపారు. ఈ ప్రాంతం 1/70 చట్టం పరిధిలో ఉండటంతో పాటు బ్లాక్‌కు సంబంధించి న్యాయస్థానంలో కేసు పెండింగ్‌లో ఉందన్నారు. ఈ కారణాలతో ప్రాజెక్టును రద్దు చేయాలని సీఐటీయూ ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు.

బొగ్గు వెలికితీతకు ఆటంకాలు.. చివరకు టెండర్ రద్దు

ప్రైవేటు సంస్థకు బ్లాక్ కేటాయించినప్పటికీ అనేక సమస్యల కారణంగా నాలుగేళ్లుగా బొగ్గు వెలికితీత చేపట్టలేకపోయిందని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో టెండర్ రద్దు చేయడం హర్షణీయమన్నారు. భవిష్యత్తులో మళ్లీ టెండర్ నిర్వహిస్తే సింగరేణి సంస్థకు బ్లాక్ దక్కేలా కార్యాచరణ చేపట్టాలని కోరారు.

కార్మికులు పోరాటాల్లో భాగస్వాములు కావాలి

సింగరేణి భవిష్యత్తును కాపాడేందుకు బొగ్గు బ్లాక్‌లను సంస్థ పరిధిలోనే కొనసాగించాల్సిన అవసరం ఉందని నరసింహారావు అన్నారు. కోయగూడెం ఓసీ3 బ్లాక్‌ను సింగరేణికి దక్కించుకునే పోరాటాల్లో కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మణుగూరు డీప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణి దక్కించుకున్న తరహాలో ఈ బ్లాక్ విషయంలోనూ సమష్టి ప్రయత్నం చేయాలని కోరారు.

సత్తుపల్లి ఓసీ3పైనా దృష్టి సారించాలి

సత్తుపల్లి ఓసీ3 బ్లాక్ విషయంలోనూ ఇదే విధానాన్ని అవలంబించాలని ఆయన కోరారు. అవంతిక సంస్థకు బ్లాక్ దక్కి నాలుగేళ్లు గడిచినా పలు కారణాలతో బొగ్గు వెలికితీతలో పురోగతి లేదన్నారు. ముఖ్యంగా ఓవర్‌బర్డెన్ తొలగింపునకు అవసరమైన స్థలం ప్రైవేటు సంస్థకు అందుబాటులో లేకపోవడం, సింగరేణి స్థలం కోరినప్పటికీ అనుమతి లభించకపోవడం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. ఈ బ్లాక్‌ను కూడా రద్దు చేసి సింగరేణికి దక్కేలా అన్ని వర్గాలు కృషి చేయాలని, తద్వారా సంస్థ భవిష్యత్తును పరిరక్షి ంచాలని మంద నరసింహారావు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచిగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

-పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్

రామగిరి ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దిక్సూచిగా నిలుస్తున్నారని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ అన్నారు.తెలంగాణలో ప్రతి గ్రామానికి డిజిటల్ కనెక్టివిటీ అందించాలనే లక్ష్యంతో టీఫైబర్ ద్వారా ఇంటింటికీ వేగవంతమైన ఇంటర్నెట్, డిజిటల్ విద్య, వైద్య సేవలు, ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి ఐటి పరిశ్రమలు మరియు అసెంబ్లీ వివరాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేస్తున్న కృషి వల్ల రాష్ట్రానికి ప్రతి సంవత్సరం 1000 కోట్లు ఆదా అవుతుందని,భవిష్యత్తులో గ్రామీణ తెలంగాణను డిజిటల్ తెలంగాణగా మార్చడంలో టీఫైబర్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.అదేవిధంగా మంథని నియోజకవర్గంలో భారీ స్థాయిలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని గాండ్ల మోహన్ పేర్కొన్నారు. రామగిరి మండలంలోని రామగిరి ఖిల్లాకు ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయడం జరుగుతుందని సుమారు ..700 కోట్ల విలువైన పారిశ్రామిక/కంపెనీ సంబంధిత పనులతో పాటు, మొత్తం దాదాపు ..1,000 కోట్ల మేర వివిధ అభివృద్ధి పనులు నియోజకవర్గంలో జరుగుతున్నాయన్నారు.రోడ్లు, మౌలిక వసతులు, పారిశ్రామిక అభివృద్ధి, విద్య, డిజిటల్ కనెక్టివిటీ, ప్రజా సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల మంథని నియోజకవర్గం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతుందనిమంథని అభివృద్ధికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చూపుతున్న ప్రత్యేక చొరవ, రాష్ట్రవ్యాప్తంగా సాంకేతిక మరియు పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తెలంగాణ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయని గాండ్ల మోహన్ పేర్కొన్నారు.

తెలంగాణ రక్షణ సేనలోకి నేతల చేరిక

జగిత్యాల నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలకు ఊతం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల నియోజకవర్గంలోని రూరల్ మండల చలిగల్ గ్రామ పలు పార్టీలకు చెందిన నాయకులు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)లో చేరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి పునుగోటి పవన్ రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దాదాపు 20 మంది కార్యకర్తలు, నాయకులు టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పవన్ రావు ఆహ్వానించారు.ఈ సందర్భంగా జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జి పవన్ రావు మాట్లాడుతూ: తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తెలంగాణ రక్షణ సేన ఎదుగుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి,యువతకు ఉపాధి, రైతుల సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజల విశ్వాసంతో అన్ని ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారని అన్నారు.పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ,ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్ యంగా తెలంగాణ రక్షణ సేనలో చేరినట్లు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై విశ్వాసంతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని పేర్కొన్నారు.



అయ్యప్ప ధర్మ ప్రచార సభకు
నూతన కార్యవర్గం

పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా అందె సదానందం

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:



అయ్యప్ప స్వామి తత్వ ప్రచారం, సనాతన ధర్మ పరిరక్షణ, ఆచార వ్యవహారాలు, సంస్కృతి-సంప్రదాయాల పరిరక్షణ లక్ష్యంగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర స్థాయి సమావేశం ఆదివారం జ్యోతినగర్‌లోని ఎన్‌టీపీసీ శ్రీమయి కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వాలంటీర్ కమాండెంట్ జనగామ తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు పుల్లంరాజు, కార్యదర్శి దూశెట్టి భాస్కర్, కోశాధికారి పోతరాజుల రమేష్, జాతీయ సభ్యుడు పోతుగంటి గంగాధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.బ్రహ్మశ్రీ రాంపల్లి వామన శర్మ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప తత్వం, దీక్ష నియమాలు, సనాతన ధర్మ పరిరక్షణ, సభ భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించి పలు కీలక తీర్మానాలు చేశారు.అనంతరం పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా అందె సదానందం, ఉపాధ్యక్షులుగా అమ్మరాజు, ముత్యాల సతీష్, కార్యదర్శిగా వేదాంతం శేషకుమార్, సంయుక్త కార్యదర్శులుగా బల్గం రవీందర్ గౌడ్, మురళీకృష్ణ, కోశాధికారిగా పల్లెర్ల జగన్, జిల్లా కమాండెంట్‌గా కనకమేడ ప్రణీత్, ప్రజా సంబంధాల అధికారిగా ఆర్.ఎస్. మూర్తి ఎన్నికయ్యారు. మరో ఎనిమిది మంది సభ్యులను కూడా కమిటీలోకి ఎంపిక చేశారు.

ఘనంగా 1991-92 ఏడవ తరగతి
బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

జూలపల్లి,ప్రభాతవార్త:





జూలపల్లి మండలం పెద్దాపూర్ శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో 1991-92 ఏడవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు.ఎన్నో ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని,తమ బాల్యంలోని పాఠశాల రోజులు,స్నేహబంధాలను గుర్తు చేసుకున్నారు.పూర్వ విద్యార్థులంతా కలిసి తమ అనుభవాలను పంచుకోవడంతో కార్యక్రమం సందడిగా సాగింది.అనంతరం శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తొగరు శ్రీనివాస్,కొండపల్లి సతీష్, పురెళ్ళ గంగయ్యగౌడ్,వైద్య లక్ష్మి నరసయ్య,కంకణాల శ్రీనివాస్,రవి, సంతోష్, అంజయ్య,రాజు,వెంకటస్వామి,పెసరు శ్రీనివాస్,స్వామి,నేరెళ్ల శ్రీనివాస్,బుదారపు అంజయ్య,యూసఫ్ అలీ,బండారి శ్రీనివాస్,నల్లల ప్రభాకర్,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు,కృష్ణమాచార్యులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

మహాలక్ష్మి అమ్మవారికి బోనం సమర్పించిన 20వ వార్డు పద్మశాలి సంఘం

మెట్‌పల్లి కల్చరల్, ప్రభాతవార్త: మెట్‌పల్లి పట్టణంలో 20వ వార్డు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గుంటుక సదాశివ్ అధ్యక్షతన ఆదివారం పట్టణంలోని మహాలక్ష్మి మ్మ అమ్మవారికి భక్తి శ్రద్ధలతో బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి బోనం సమర్పించి అమ్మవారిని దర్శించుకుని వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి, పంట ,ఆవులు ,ప్రతి వన్య ప్రాణి ఆరోగ్యంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ప్రజలకు సుఖ సంతోషాలు, సిరిసంపదలు కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుంటుక సదాశివ్, ప్రధాన కార్యదర్శి వాసం సంతోష్, కోశాధికారి గుంటుక నరేష్ కుమార్, జోగ సత్య



నారాయణ, గుజ్జేటి నరేందర్ ,గోవర్ధన నరేందర్, చింతకింది దశరథం 20 పద్మశాలి సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా అందరూ పాల్గొని మొక్కులు చెల్లించుకునారు అనంతరం ఆట, పాటలతో మెహిందీ కార్యక్రమాలతో కార్యక్రమాన్ని సంబరాలతో జరుపుకున్నారు.

స్పందనకు వందనం

- ఐకెపి కార్యాలయానికి చేరుకున్న ట్రాక్టర్ ట్రాలీ..!

- కనిపించని ఇంజన్ వార్తా కథనంతో స్పందించిన అధికార యంత్రాంగం

మల్లాపూర్ ప్రభాతవార్త ఆగస్టు 09:

గత రెండు రోజుల క్రితం వార్తా దినపత్రికలో ట్రాలీ చెత్త కుప్పలో.. ఇంజన్ షెడ్డులో.. ప్రచురితమైన వార్త కథనానికి సంబంధిత శాఖ అధికారులు స్పందించారు. ఎట్టకేలకు చెత్తకుప్పలో ఉన్న ట్రాలీని తీసుకువచ్చి మండల కేంద్రంలోని స్థానిక ఐకెపి కార్యాలయం ఎదుట



సురక్షి తంగా పెట్టారు. కానీ ఇంకా సంబంధిత ట్రాక్టర్ ఇంజన్ రాకపోవడంపై మండల లోని పలు గ్రామాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులు, ఉన్నత స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు అసహనము వ్యక్తం చేస్తున్నారు. నెలలు గడిచినప్పటికీ ప్రభుత్వానికి సంబంధించిన లక్షల విలువైన ట్రాక్టర్ ఎవరి లేని అనాధగా నెలల తరబడి ఉండడం ఏమిటోనని

నూతనంగా నియమితులైన కాంగ్రెస్ నాయకులకు ఘన సన్మానం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శులు జెట్టి లక్ష్ మ్ణ్, మార్గం కిరణ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు లవ్ కుమార్‌లను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ రైసుద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు.. పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైలారపు రాంబాబు, ముఖీమ్, కౌన్సిలర్ నరేష్, కోఆప్షన్ సభ్యుడు మాధవరెడ్డి, బుర్ర మహేందర్,అందే మారుతి తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

మల్లాపూర్ ప్రభాతవార్త:

మల్లాపూర్ మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మండల అభివృద్ధి, ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు, అలాగే భవిష్యత్తులో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా చర్చిస్తూ మండల రివ్యూ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, నూతన సర్పంచులు, నూతన ఉప సర్పంచులు, నూతన వార్డు సభ్యులు, పార్టీ అధ్యక్షులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని మండల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా



అందేలా కృషి చేయాలని నిర్ణయించారు.

చిట్టాపూర్‌లో ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు

మల్లాపూర్ ప్రభాతవార్త: మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా చిట్టాపూర్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆదివాసుల హక్కులకోసం వారికీ అండె ప్రతిఫలాలకోసం సామజిక, ఆర్థిక రాజకీయ ప్రయోజనాలు అందేవరకు పోరాడుతాం అని జగిత్యాల జిల్లా అధ్యక్షులు మట్ట సంజీవ్ అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, శంకరమ్మ, ఆశాలు, ఉపసర్పంచ్ ప్రణయ్ గౌడ్, ఐక్యవేదిక ప్రెసిడెంట్ నారవేణి జనార్దన్, ఉపాధ్యక్షులు, సుదర్శన్ గ్రామ ఆదివాసీ నాయకులు రాజానర్సు,రాజు,నర్సయ్య,భూమేష్, శంకర్ రాకేష్ రమేష్ ప్రదీప్, నరేందర్ పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త



పోచమ్మ తల్లికి బోనం సమర్పణ

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా, ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా మెట్‌పల్లి పట్టణ బీజేపీ అధ్యక్షుడు ధోనికేల నవీన్ పోచమ్మ తల్లికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గంగపుత్ర సంఘం సభ్యులతో కలిసి బోనం నెత్తిన ఎత్తుకుని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్న ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ధోనికేల నవీన్ మాట్లాడుతూ.. జగన్మాత పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు, మహిళలు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వం

మల్లాపూర్ ప్రభాతవార్త: మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామంలో



భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని రెండు ఇంజన్ల సర్కారని అన్నారు. ఈ సమావేశంలో గ్రామ శాఖ నూతన అధ్యక్షుడిగా నలిమెల ప్రసాద్ ని, ఉపాధ్యక్షుడిగా గుగ్లావత్ మహేష్ ను కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వేంపల్లి గ్రామ సర్పంచ్ గుగ్లావత్ రాజేందర్, మిట్టపల్లి దివాకర్ రెడ్డి, వేముల నరేష్, గోపినేని రాజేందర్, రాజ్ యాదవ్ వేల్పుల, రాగెల్లి రాజేశం, వెల్మల రాజశేఖర్, జై గణేష్, భుక్య మహేష్, వేంపల్లి గ్రామ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా 66వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

యూత్ కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మెట్‌పల్లి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట ప్రణయ్, మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు మహమ్మద్ రైస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముఖీ, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాహుల్, మెట్‌పల్లి టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుల్లూరు వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బర్ల సూరి పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రధాన కార్యదర్శులు జెట్టి లక్ష్ మ్ణ్, మార్గం కిరణ్, టౌన్ ఉపాధ్యక్షుడు లవ్ కుమార్, అండి బాబూజీ, బుర్ర మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువత కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక అని, పార్టీ



సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ బలోపేతానికి యువ నాయకులు, కార్యకర్తలు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సిరిసిల్ల ప్రజలను పట్టించుకోని కేటీఆర్ రాజీనామా చేయాలి

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:



సిరిసిల్ల ప్రజలను, సమస్యలను పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూర్య దేవరాజు డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ కనబడటం లేదని ప్లకార్డు లతో గాంధీ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ గెలిచిన తర్వాత ప్రజాసమస్యలను పరిష్కారం కొరకు సిరిసిల్ల పట్టణంలో వారం రోజుల పాటు ఉండి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపిన సిరిసిల్ల నియోజకవర్గం లోనే కనబడటం లేదని అన్నారు. సమస్యలు పరిష్కరించడంలో కేటీఆర్ కు సమయం దొరకకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని అన్నారు. గతంలో మీ ప్రభుత్వం ఉన్న సిరిసిల్ల ప్రజల సమస్యలు పట్టించుకోలేదన్నారు.ప్రజాసమస్యల కొరకు వారి బాగోగులు గురించి అధికారులతో ఎప్పుడైనా రివ్యూ మీటింగ్ పెట్టినవా ప్రజా సమస్యలు అభివృద్ధి గురించి ఎప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం కలిసిన దాఖలు లేవన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, మహిళా జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత , మైనార్టీ జిల్లా అధ్యక్షులు రియాజ్, కౌన్సిలర్లు కూరపాటి శ్రీశైలం, లింగంపల్లి గంగరాజు,బొద్దుల శ్రీనివాసు,జిల్లా ప్రధానకార్యదర్శి మంగ కిరణ్ , దుబ్బాల వెంకటేశం, రాజు, అరుణ, బైరి ప్రభాకర్, రాము, కంసాల మల్లేశం ,దేవదాసు, మైసయ్య,పిట్టల శ్రీకాంత్,నక్క నరసయ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లలో వైభవంగా పోచమ్మ తల్లి బోనాలు

- శ్రీ అభయాంజనేయ సొసైటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

సిరిసిల్ల బ్యూరో,ఆగస్టు 9,ప్రభాతవార్త:

సిరిసిల్ల పట్టణంలో భక్తిశ్రద్ధల నడుమ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీ అభయాంజనేయ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో స్థానిక భక్తులు, సొసైటీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు రామ్మోహన్ మాట్లాడుతూ. నాటి సంప్రదాయం ప్రకారం గ్రామాలు, పట్టణాలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు ప్రసాదించాలని కోరుతూ పోచమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి నట్లు తెలిపారు.



గ్రామీణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రశాంత వాతావరణంలో, భక్తి పారవశ్యం నడుమ జరుపు కోవడం సంతోషంగా ఉందన్నా రు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయాంజనేయ సొసైటీ అధ్యక్షులు బొల్లి రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి, సొసైటీ ముఖ్య సభ్యులు తిరుపతిరెడ్డి,శంకర్,వెంకటేశం,రత్నాకర్, కరుణాకర్ రెడ్డి,శ్యామ్, లచ్చయ్యల తో పాటు పలువురు భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

వెంగళ వెంకటేశం కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి పట్టణ అధ్యక్షుడు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



వెంగళ వెంకటేష్ కుటుంబాన్ని ఆదివారం బిజెపి పట్టణ అధ్యక్షుడు పరామర్శించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ వెంకటేష్ మృతికి కారకులైన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. భారతీయ జనతా పార్టీ అండగా ఉంటదని అన్నారు. కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శలో వారి వెంట మ్యాన రాంప్రసాద్, సూరం వినయ్, సిద్ధి దేవరాజు , గాలి శ్రీనివాస్,లింగం,శంకర్ ,మధు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెంకట్‌రావుపల్లి లో వనభోజనాలు

బోయిన్‌పల్లి,ప్రభాతవార్త:



భక్త మార్కండేయ పద్మశాలి సమాజసేవ సంఘం వెంకట్రావుపల్లి గ్రామంలో ఆదివారం రోజున ఆషాడ మాస వనభోజనాల కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అలవాల వెంకటేశం, ఉపాధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు నక్క నారాయణ, ప్రధాన కార్యదర్శి మామిడాల జగన్నాథం, కోశాధికారి వెంగళ శ్రీనివాస్ ,నక్క వేణు, ప్రచార కార్యదర్శి దూస రాజశేఖర్ సభ్యులు నక్క ఉషాలు నక్క లక్ష్మీనారాయణ, దూస ప్రతాప్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

దేశాయిపల్లె శివారులో గుంతలమయంగా మారిన రహదారి

-తక్షణమే మరమ్మతులు చేపట్టాలని స్థానికుల విజ్ఞప్తి

బోయిన్‌పల్లి,ప్రభాతవార్త:



బోయిన్‌పల్లి మండలం దేశాయిపల్లె గ్రామ శివారులోని రహదారి గుంతల మయంగామారి ప్రమాదకరంగా తయారైంది. కొదురుపాక నుంచి బోయినపల్లి కి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ప్రతిరోజూ రైతులు, ప్రజలు, అధికారులు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నారు. అయినప్పటికీ రహదారి పరిస్థితిని సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రహదారిపై ఏర్పడిన పెద్ద గుంతల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు సరిగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురిసినప్పుడు గుంతల్లో నీరు చేరడంతో రహదారి పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది.ప్రజలు, రైతులు, అధికారులు నిత్యం రాకపోకలు సాగించే ఈ రహదారిపై వెంటనే మరమ్మతులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి రహదారిని పరిశీలించి గుంతలను పూడ్చి, ప్రజలకు సురక్షి తమైన రాకపోకలు కల్పించాలని కోరుతున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితులు ఏర్పడకముందే అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆన్లైన్ బుకింగ్ లో రైతులకు ఇబ్బందులు

-మొదటి దశకు అందాల్సిన యూరియా అందక రైతులకు అష్ట కష్టాలు

ముస్తాబాద్ ,ప్రభాతవార్త:

మండలములోని రైతులకు మొదటి దశలో అందాల్సిన యూరియా రైతులకు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు.ఆన్లైన్ లో బుకింగ్ కాక ఆందోళనలో రైతులు ఉదయం నుండే ఫోన్లో వేచి చూస్తున్నారు.ప్రభుత్వాలు మారుతున్న తరుణంలో రైతులకు గండాలు ఎదురవుతున్నాయి.గత ప్రభుత్వంలో యూరియా కోసం లైన్లో వేచి చూసిన ఇబ్బంది లేదు కానీ ఇప్పుడు ఆన్లైన్ లో రెండే నిమిషాల్లో మటుమాయం అవుతుంది.

సిరిసిల్ల వార్త

ప్లాస్టిక్ నివారణకు సహకరించాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



ఆగస్టు 15వతేదీ నుంచి ఇల్లంతకుంట గ్రామంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించేందుకు చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ రాజు తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే అనర్థాలను అరికట్టి, పరిశుభ్రమైన వాతావరణాన్ని గ్రామ ప్రజలకు అందించడమే లక్ష్యంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ రాజు ఇంటి పరిసరాలు,డ్రైనేజీలలో చెత్తాచెదారం,ప్లాస్టిక్ వ్యర్థాలను వేస్తే రూ.2 వేల 500 జరిమానా, వర్తక,వ్యాపార సముదాయాల ముందు చెత్త వేస్తే రూ.5 వేలు జరిమానా విధించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా ఫంక్షన్ హాళ్లు, హోటళ్లలో ప్లాస్టిక్ వస్తువులను వినియోగిస్తే రూ.25 వేల జరిమానా విధించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లో మాత్రమే చెత్త వేయాలని సర్పంచ్ కోరారు.

పోచమ్మ తల్లికి విశ్వబ్రాహ్మణుల బోనాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త :



మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణులు ఆదివారం పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా మహిళలు బోనాలను నెత్తిన ఎత్తుకుని సంప్రదాయబద్ధంగా వెళ్లారు.తప్పెట్ల మోతల నడుమ గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరారు.భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఆలయానికి చేరుకుని బోనాలను సమర్పించారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి.అమ్మవారి కృపతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ కులస్తులు పాల్గొన్నారు.

గోల్డెన్ స్పెషాలిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త :



మండలములోని వంతడుపులలో గోల్డెన్ స్పెషాలిటీ కరీంనగర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.శిబిరానికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించు కున్నారు.అవసరమైన వారికి వైద్యులు బీపీ,షుగర్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు సూచనలు,సలహాలు అందించారు.అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నారై దంపతుల ఔదార్యం... పేద మహిళా కుటుంబానికి నూతన గృహ నిర్మాణం

బీర్‌పూర్,ప్రభాతవార్త:





రెక్కాడితే గానీ డొక్కాడని ఓ నిరుపేద కుటుంబానికి ఆస్ట్రేలియాలో స్థిరపడిన ఎన్నారై దంపతులు ఆపన్నహస్తం అందించారు. వారు అందించిన రూ.2.60 లక్షల ఆర్థిక సాయంతో నిర్మించిన నూతన గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది.జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన సీపెల్లి జమున భర్త గతంలో మరణించగా, ఆమె తన ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడితో కలిసి పూరి గుడిసెలో నివసిస్తోంది. కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ఆమె దీనస్థితిని గుర్తించి, ఆస్ట్రేలియాలో నివాసముంటున్న జగిత్యాలకు చెందిన ఎన్నారై దంపతులు కోటగిరి రంజిత్ రాధికలు ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చారు.కోటగిరి రంజిత్ రాధికలు ఒక పేద కుటుంబానికి ఇల్లు కట్టించి ఇవ్వాలనే సంకల్పంతో జగిత్యాలకు చెందిన సామాజిక సేవకుడు సామ ఉమాపతిని సంప్రదించారు. ఉమాపతి ఈ విషయాన్ని ధర్మపురికి చెందిన మరొక సామాజిక సేవకుడు రేణికుంట రమేష్‌కు వివరించారు. రమేష్ పర్యవేక్షణలో, ఎన్నారై దంపతులు పంపిన రూ.2.60 లక్షలతో పక్కా గృహాన్ని నిర్మించారు.నూతనంగా నిర్మించిన ఈ గృహాన్ని రంజిత్ తల్లిదండ్రులైన కోటగిరి శ్రవణ్ కళ దంపతులు ఆదివారం శాస్త్రోక్తంగా ప్రారంభించి జమున కుటుంబానికి అందజేశారు. కష్టకాలంలో ఆదుకుని సొంతింటి కలను సాకారం చేసిన ఎన్నారై దంపతులకు, నిర్మాణంలో సహకరించిన సామాజిక సేవకులకు జమున కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమై కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల సత్యసాయి అభయహస్తం సభ్యులు, గ్రామ సర్పంచ్ హరీష్, ఉప సర్పంచ్ జితేందర్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ శ్రీనివాస్, డైరెక్టర్లు సత్యనారాయణ, రమేష్, సామాజిక సేవకులు గర్ల్‌కుర్తి రమేష్, ఆడెపు వెంకటేష్, గంగాధర్, బాపురెడ్డితో పాటు స్థానిక యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో మహా బోనాల జాతర

- ఈ నెల11న మినీ స్టేడియం నుంచి పోచమ్మతల్లి ఆలయం వరకు ఊరేగింపు
- 51 రకాల బోనాలతో అమ్మవారికి సమర్పణ..కళాకారుల వెల్లడి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కళాకారుల ఖిల్లా అని, ఎంతోమంది కళాకారులకు ఈ గడ్డ పుట్టినిల్లు అని జానపద కళాకారులు పేర్కొన్నారు. కళలనే నమ్ముకుని జీవిస్తున్న కళాకారులు ఎంతోమంది ఉన్నారని, వివిధ కళారూపాలకు చెందిన 64 కళల కళాకారులు సమాజానికి తమ వంతు సేవ అందిస్తున్నారని తెలిపారు. పట్టణంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కళాకారులు మాట్లాడుతూఈ నెల 11వ తేదీన జగిత్యాల పట్టణంలోని మినీ స్టేడియంలో మహా బోనాల జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 64 కళలకు చెందిన కళాకారులంతా ఏకతాటిపైకి వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మినీ స్టేడియం నుంచి ప్రారంభమయ్యే బోనాల జాతర పాత బస్టాండ్, తహసీల్ చౌరస్తా, టవర్ సర్కిల్ మీదుగా పోచమ్మవాడలోని పోచమ్మతల్లి ఆలయం వరకు కొనసాగుతుందని చెప్పారు. అక్కడ అమ్మవారికి 51 రకాల బోనాలను సమర్పించి కార్యక్రమాన్ని ముగించనున్నట్లు వివరించారు. జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల జాతరను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో రచయితలు ఎస్వీ మల్లిక్ తేజ, ఎండి అభి, పీఎల్ రెడ్డి, మామిడి మోనిక, ఎములవాడ మహిపాల్, గాయకులు నడిగడ్డ రాజు,లక్ష్మీ ,గీతా,చుంచు మల్లేశం, దాగడ్ క్రాంతి, గంగాధర్ నాయక్,నటి సిరి, యాంకర్ నమిలకొండ సాకేత్, గాయకులు అల్లనూరి ప్రదీప్ కుమార్, సంగెం బాబు, మల్యాల సతీష్, డాన్స్ మాస్టర్లు చిరంజీవి, చాంద్ పాషా, నలువాల రాము, రాజేష్, ఆర్టిస్టులు కచ్చు మహేష్, శ్రీనివాస్, కొడిపెల్లి అభి, గడ్డం మోహన్ రెడ్డి, పాడ్ ప్లేయర్ సందీప్ రావుతో పాటు బోనాల జాతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

యువత హక్కులు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతాం

- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్
- కొడిమ్యాలలో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కొడిమ్యాల,ప్రభాతవార్త:



యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్ యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అజయ్ గౌడ్ మాట్లాడుతూ యువత హక్కుల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణకోసం,దేశ అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేయడం కోసం యూత్ కాంగ్రెస్ నిరంతరం పోరాడుతోందని అన్నారు. యువతలో నూతన ఉత్సాహాన్ని నింపుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షాన పోరాడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత మరింత చురుకైన పాత్ర పోషించాలని, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ముందుండాలని ఆకాంక్షించారు.యువతే దేశభవిష్యత్తు అని,సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతూ ప్రజాసేవలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోగూరి నాగభూషణ్ రెడ్డి,సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి, మండల అధ్యక్షుడు కడారి మల్లేశం, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు చిలువేరి నారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరి రాజేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గోల్కొండ రాజు, కవ్వం మధు, ఆరే మధు, తిరుపతి రెడ్డి, కడారి లడ్డు, పవన్, అంతడ్పుల జలంధర్, గడ్డమీది గంగయ్య, పిడుగు లక్ష్మారెడ్డి, చిర్ర చింటూ, కోలపురం రమేష్, కంబల్ల రాజమల్లు, గుడి రమణారెడ్డి, అన్వేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చందుర్తి గ్రామపంచాయతీ ఎదుట క్షుద్ర పూజలు

చందుర్తి , ప్రభాతవార్త :

చందుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఎదుట ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేశారు. గ్రామపంచాయతీ గేటు ఎదుట మధ్యాహ్నం సమయంలో కోడి కోయడంతో స్థానికంగా తీవ్ర భయాందోళనలకు గురిచేస్తుంది.గ్రామపంచాయతీ ఎదుట క్షుద్ర పూజలు చేసిన వారిని పోలీసులు గుర్తించి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. కాగా గతంలో ఉపాధి హామీ పనుల్లో భాగంగా ఆడిట్ కోసం వచ్చిన ఓ మహిళ భయపడి అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో భయపడిన చోట కోడిని తింపివేయాలని క్షుద్ర పూజారులు సూచించడంతోనే కోడిని పడేసినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఏదిఏమైనా మండల కేంద్రంలో క్షుద్ర పూజలు కలకలం సృష్టించాయి.



బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయంలో జగిత్యాల పట్టణ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ప్రత్యేక పూజలు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:



హైదరాబాద్ లోని బాల్కంపేట ఎల్లమ్మతల్లి ఆలయంలో జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్పర్సన్, కాంగ్రెస్ నాయకురాలు ఆడువాల. జ్యోతి ఆదివారం ధర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయానికి చేరుకున్న జ్యోతి కి ఆలయ అర్చకులు,భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో స్వాగతం పలికారు.అనంతరం శ్రీ ఎల్లమ్మ తల్లి అభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అమ్మవారి సన్నిధిలో కొద్దిసేపు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో జీవించాలని కోరుకున్నారు.

లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి సమావేశంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, లయన్స్ క్లబ్ జగిత్యాల ప్రధాన కార్యదర్శి అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:



లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి సమావేశం కరీంనగర్ కొత్తపల్లి వసుధ కన్వెన్షన్‌లో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320బి ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ఇన్‌స్టలేషన్ మీటింగ్ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ హాజరై సమావేశంలో పాల్గొన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలు, సమాజ సేవలో లయన్స్



సభ్యుల పాత్ర, భవిష్యత్‌లో చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు.సమాజంలోని అవసరమైన వర్గాలకు సేవలు అందించడం, విద్య, వైద్యం, మహిళలు, యువత, పేద ప్రజలకు సహాయం చేయడం వంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320బి నూతన క్యాబినెట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జోన్ చైర్పర్సన్ తాటిపాముల వినోద్ కుమార్, డిస్టిక్ క్యాబినెట్ మెంబర్ వడ్లగట్ల శంకర్, అధ్యక్షులు గుండేటి గంగాధర్, లయన్స్ క్లబ్ జగిత్యాల సభ్యులు వడ్లగట్ల గోపి, చిలివేరి రాజ్ కుమార్, అంగడి ఆనందం, బత్తుల ప్రదీప్ మరియు లయన్స్ క్లబ్ జగిత్యాల డిస్ట్రిక్ట్ మెంబర్స్ అందరూ పాల్గొనడం జరిగింది.

సొమ్ము ఒకరిది... సోకు ఒకరిది...

అభివృద్ధిని అడ్డుకునేది రాష్ట్ర ప్రభుత్వమే

పథకాలన్నీ కేంద్రానివే..

డిప్యూటీ మేయర్ ఫైర్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ నిధుల వల్లే కరీంనగర్ నగరం అభివృద్ధి చెందుతుందని తెలిసి, తెలియని కొంతమంది నాయకులు గొప్పలు చెప్పుకోవడం హాస్యస్పందంగా ఉందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మండిపడ్డారు. ఆదివారం స్థానిక ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నా, ఉమ్మడి జిల్లాకు సంబంధించిన మంత్రులు, శాసనసభ్యులు నగర అభివృద్ధికి గానీ, జిల్లా అభివృద్ధికి గాని నయాపైసా తెచ్చింది లేదని చెప్పారు. సొమ్ము ఒకరిది.. సోకు ఒకరిది అన్న చందంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులతోనే కరీంనగర్ అభివృద్ధికి చెందుతుందని గొప్పలు చెప్పుకోవడం చాలా విడ్డూరమని ధ్వజమొత్తారు.

-4 లక్షల కోట్ల అప్పు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నుండి కొత్తగా 4 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసినా... కరీంనగర్ అభివృద్ధికి ఒక్క రూపాయి కేటాయించలేదని స్పష్టం చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రులు, శాసనసభ్యులు కరీంనగర్ అభివృద్ధి కొసం ప్రతేకంగా ఒక పథకాన్ని రూపకల్పన చేసి, రాష్ట్ర ప్రభుత్వం నుండి వెయ్యి, రెండువేల కోట్ల రూపాయలు తీసుకొస్తే తమ పాలకవర్గం ప్రత్యేక స్వాగతం పలికి, పెద్దఎత్తున పౌర సన్మానం చేస్తామని తెలిపారు. ఏ ప్రయత్నం చేయకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాల్లో రాష్ట్ర వాటా కింద ఇచ్చే నిధులకు ముందుకు వచ్చింది తప్ప, ప్రత్యేకంగా ఏ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా నిధులు కేటాయించక పోవడం దురదృష్టకరమన్నారు. నగర అభివృద్ధి కోసం ఇప్పటివరకు చేపట్టిన స్మార్ట్ సిటి ప్రాజెక్టుతో మొదలుకొని అమృత్ 1,2, యూఐడిఎఫ్, ఆర్వోబి, సిఆర్ఎఫ్, యూసిఎఫ్ అన్ని కూడ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాల్లో టైప్ 2, టైప్ 3 లో లక్ష నుండి 10 లక్షల జనాభా గల నగరాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంలో భాగంగా సంబంధిత పథకాలను ప్రవేశ పెట్టిందని స్పష్టం చేశారు. ఇందులో ప్రతిపోట కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన వాటాను చెల్లించడం జరిగిందని తెలిపారు.

-పథకాలన్నీ కేంద్రానివే

స్మార్ట్ సిటీ ప్రాజెక్టు ఫండ్ లో కేంద్ర ప్రభుత్వం వాటా 50 శాతం, రాష్ట్ర ప్రభుత్వం వాటా 50 శాతం అయితే ఒక్క రూపాయి అప్పు ఎక్కడ లేదని తెలిపారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు 46 అభివృద్ధి పనుల్లో 41 ప్రాజెక్టుల పనులు పూర్తిచేయడం జరిగిందని తెలిపారు. అమృత్ పథకం రెండు విడతల్లో 274 కోట్లు మూడవ విడుతలో మరో 80 కోట్లు తీసుకురావడం జరిగిందని తెలిపారు.అర్బన్ చాలేంజ్ ఫండ్ స్కీం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో 840 కోట్లు కరీంనగర్ నగర అభివృద్ధి కోసం తీస్కరావడం జరిగిందని తెలిపారు. బీజేపీ పాలకవర్గం ఏర్పడితే....నిధులు తెస్తామని ప్రజలకు ఇచ్చిన మాట కోసం యూసిఎఫ్ పథకాన్ని తెచ్చినట్లు స్పష్టం చేశారు. ఇందులో 210 కోట్ల రూపాయల నిధులు పూర్తి స్థాయిలో కేంద్ర ప్రభుత్వం ఇప్పించే బ్యాంకు రుణమని స్పష్టం చేశారు. 420 కోట్లను హడ్కో ద్వారా కేంద్ర ప్రభుత్వమే ఇప్పించడం జరిగిందని స్పష్టం చేశారు. ఇందులో 25 శాతం వాటా ఇచ్చే రాష్ట్ర ప్రభుత్వమే గొప్ప అని జబ్బలు చరుచుకోవడం విడ్డూరం అన్నారు. యూఐడీఎఫ్ లో కూడ నేషనల్ హౌజింగ్ బ్యాంకును అనుసంధానం చేసి అతి తక్కువ వడ్డీ రేటుతో స్థానిక సంస్థల పై భారం పడకుండ కేంద్ర ప్రభుత్వమే నిధులు మంజూరు చేసిందని తెలిపారు. పూర్తి స్థాయిలో కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి కరీంనగర్ నగర అభివృద్ధికి దోహద పడుతుంటే... రాష్ట్ర ప్రభుత్వ నాయకులు గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదం అని ధ్వజమొత్తారు. కేంద్ర ప్రభుత్వ నిధులు లేని పథకాలు ఎక్కడున్నాయో గొప్పలు చెప్పే నాయకులు తెలుపాలని ప్రశ్నించారు. గతంలో గాని ప్రస్తుతం గానీ కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధికి ప్రత్యేకంగా ఏ పథకం ద్వారా నిధులు తెచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా కేంద్రమైన కరీంనగర్ నగరానికి ప్రత్యేక పథకం రూపకల్పన చేసి నిధులు తేవడం చేదకాదు కానీ గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా కట్టని పరిస్థితిలో 16 వ ఆర్థిక సంఘం నిధుల నుండి కట్టాల్సి ఉంటుందని, 16 వ ఆర్థిక సంఘం నిధులు ఇచ్చేది కూడ కేంద్ర ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.

-అభివృద్ధిని అడ్డుకునేది రాష్ట్ర ప్రభుత్వమే

రైల్వే ఓవర్ బ్రిడ్జ్ గురించి కాంగ్రెస్ నాయకులు చాలా మాట్లాడుతున్నారని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జ్ కు నిధులు తెస్తే టెండర్ పిలిచింది ఎవరని ప్రశ్నించారు. రైల్వే ఓవర్ బ్రిడ్జ్ లో ఇప్పటి వరకు భూసేకరణ పూర్తి చేయడం చేత కాలేదని ఎద్దేవా చేశారు. సేతుబందన్ కింద 156 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇస్తే, పనులు చేయించకుండ నిరక్ష ్యం చేసేది రాష్ట్ర ప్రభుత్వమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చినా పనులు చేయించే స్తోమత లేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. రైల్వేస్టేషన్ అభివృద్ధికి లో ఒక్క రూపాయి రాష్ట్ర ప్రభుత్వంది లేదని, సి ఆర్ ఎఫ్ కింద వందల కోట్లు నిధులు కేంద్ర ప్రభుత్వం ద్వారా బండి సంజయ్ కుమార్ చొరవతో వచ్చాయని తెలిపారు. ప్రతి పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, ఎక్కడ కేంద్ర ప్రభుత్వ నిధులు లేనిదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం నిధుల వాటా ఉన్న ప్రతి పని ఆలస్యమే జరుగుతున్నాయని, పనులు జరుగకుండ అభివృద్ధిని అడ్డుకునేది రాష్ట్ర ప్రభుత్వమని ధ్వజమొత్తారు. కేంద్ర ప్రభుత్వం పథకాల పై మాట్లాడే నాయకులు అన్ని తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. హడ్కోకు కేంద్ర ప్రభుత్వం గ్యారెంటీతో రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు ఇచ్చే.... వెసులు బాటు కల్పించిందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు గొప్పలు చెప్పడం మానుకొని, నగర అభివృద్ధికి ప్రత్యేక పథకం ద్వారా నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రజలను మభ్యపెట్టే మొసం చేసి రాజకీయ పబ్బం గడుపుకునేలా వ్యాఖ్యలు చేయకూడని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన హక్కులను కాపాడాలి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:రాజ్యాంగం కల్పించిన గిరిజన హక్కులను ప్రభుత్వాలు కాపాడాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీమా సాహెబ్ డిమాండ్ చేశారు. ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవం సందర్భంగా ఆదివారం కరీంనగర్ లో కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అటవీ సంరక్షణ చట్టం 2023 పేరుతో గిరిజనులను అడవుల నుంచి వెళ్లగొట్టే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేసి గిరిజన యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. లేనిపక్షంలో గిరిజన యువతతో కలిసి పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ నాయక్, కిరణ్, శ్రీనాథ్, సురేష్, శ్రీకాంత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ప్రత్యేక పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హైదరాబాద్‌లోని బాల్కంపేట ఎల్లమ్మతల్లి ఆలయంలో జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, కాంగ్రెస్ నాయకురాలు ఆడువాల జ్యోతి ఆదివారం ధర్సించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు., ఆలయానికి చేరుకున్న జ్యోతి కీ ఆలయ అర్చకులు, భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ ఎల్లమ్మ తల్లి అభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమ్మవారి సన్నిధిలో కొద్దిసేపు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారో గ్యాలతో, సిరిసంపదలతో జీవించాలని కోరుకున్నారు.

కరీంనగర్ వార్త



సాధన స్కూల్‌లో బోనాల పండుగ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాడ బోనాల పండుగను జ్యోతి నగర్ లోని సాధన స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ లో ఘనంగా ఆదివారం నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినులు సంప్రదాయ దుస్తులతో బోనాలను తీసుకువచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, బోనాల పాటలతో పాఠశాలంతా భక్తిమయ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. సి.హెచ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఆషాడ మాసంలో జరుపుకునే బోనాల పండుగ రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవంగా నిలిచిందన్నారు. గతంలో హైదరాబాద్ ప్రాంతానికి మాత్రమే పరిమితమైన ఈ బోనాల సంబరాలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ప్రసిద్ధి చెందాయని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావి తరాలకు అందించేందుకు పాఠశాలల్లో ఇలాంటి వేడుకలు నిర్వహించడం అవసరమని, తెలంగాణ సంస్కృతిపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు సాంప్రదాయాలను గౌరవించేలా చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపల్ వి. కుమారస్వామి, ప్రైమరీ ప్రిన్సిపల్ ధనలక్ష్మి, పి.ఈ.టి జి. నరేందర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పెద్ద పాల్గొన్నారు.

పారమితలో బోనాల పండుగ

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఆషాఢ మాస బోనాల పండుగ వేడుకలను ప్రధానోపాధ్యాయుడు హన్మంత రావు జ్యోతి ప్రజ్వలన చేసి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్వయంగా బోనాలు ఎత్తుకుని, పులివేశాలు, పోతురాజుల వేషధారణలతో డప్పు చప్పుళ్ల నడుమ అమ్మవారికి బోనాలు సమర్పించి సందడి చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు హన్మంతరావు ఆషాఢమాస బోనాల చరిత్ర, విశిష్టతను వివరించారు.సంస్కృతిని కాపాడుకుంటూ ముందుకు సాగాల్సిన విధానాన్ని తెలియజేశారు. పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రశ్మిత, వినోదరావు, వి.యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవాని, నిఖిత, సాంస్కృతిక సమన్వయకర్త సుష్మ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలంగాణ సాంప్రదాయ సాంస్కృతిక పండగ అయినటువంటి బోనాలు పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలాగా ప్రతి గ్రామంలో బోనాల పండుగ చాలా ప్రాముర్యం పొందిందని అలాగే పట్టణాలలో కూడా అందరూ చాలా ఘనంగా నిర్వహించుకుంటున్నారని ఇదేవిధంగా మా పాఠశాల అయినటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం బోనాల పండుగను ఘనంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు బోనం ఏర్పాటుచేసి బోనాన్ని నెత్తిన ఎత్తుకొని ఊరేగింపుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు చక్కగా నిర్వహించారు. ఈనాటి విద్యార్థులకు తెలంగాణ సాంప్రదాయం తెలంగాణ సంస్కృతి ప్రాచీన పండుగలు వాటి ప్రాశస్తం తెలియజేయాలని ఇలాంటి పండుగల ద్వారా విద్యార్థులకు చక్కగా



దోహదపడుతుందని తెలిపారు. ఈ ఆషాడ మాసంలో విద్యార్థులందరూ గోరింటాకును వారి చేతులకు అలంకరించుకొని మెహందీ పండుగను కూడా చాలా సంతోష భరితమైన విధానంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే. జయప్రకాష్, యం. సమ్మిరెడ్డి, సిహెచ్. కౌసల్య, జి. అన్నపూర్ణ, కే. సత్యం, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ, కే. శంకర్, జె. రాధిక రాణి, ఎం. సుధాకర్, డి. ఉమాదేవి, ఎం. స్రవంతి, యు. లక్ష్మణ చారి, ఆర్ దేవేందర్, డి. పరమేశ్వర్, వనిత, విశ్వతేజ, పాఠశాల విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల అద్భుత ప్రతిభ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలు జరగగా హుజురాబాద్ పట్టణానికి చెందిన 12 మంది కరాటే విద్యార్థిని, విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారని గ్లోబల్ శోటోకాన్ కరాటే డు ఇండియా జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు, బ్లాక్ బెల్ట్ కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ తెలిపారు. ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు సుమారు 400 మంది విద్యార్థులు హాజరు కాగా హుజురాబాద్ కు చెందిన తన విద్యార్థులు కరాటే లోని వివిధ అంశాల్లో బహుమతులు పొందారని అన్నారు. ఎస్కే సాదుల్లా బాబా కటాస్ స్పారింగ్ గోల్డ్, సిల్వర్ మెడల్స్, ఎం. భాను తేజ కటాస్ లో గోల్డ్ మెడల్, సిహెచ్ సాయి చరణ్ కటాస్, స్పారింగ్ లో రెండు గోల్డ్ మెడల్స్, జున్ను కావ్య కటాస్ లో గోల్డ్ మెడల్, ఎండి. హుమేరా తస్లీమ్ కటాస్ లో గోల్డ్ మెడల్, పి. సహస్ర కటాస్ లో



గోల్డ్ మెడల్, పి. కిరణ్ మై కటాస్ లో గోల్డ్ మెడల్, వి. వినూత్న కటాస్ లో గోల్డ్ మెడల్, ఎండి. సహారా గోల్డ్ మెడల్, జి. నక్షత్ర కటాస్ లో గోల్డ్ మెడల్, హేమ కటాస్ లో గోల్డ్ మెడల్, నిస్సి గోల్డ్ మెడల్, ఎల్లో బెల్ట్ సాధించిందని అన్నారు. కరాటేలో అద్భుత ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులను పలువురు అభినందించారు.

నూతన గ్రామ కమిటీ ఎన్నిక

అధ్యక్షునిగా సమ్మిరెడ్డి....ప్రధాన కార్యదర్శి గా రవీందర్‌రెడ్డి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలము ఘనముక్కుల గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీ అధ్యక్షునిగా మిరియాల సమ్మిరెడ్డి, ఉపాధ్యాక్షునిగా ఆరుట్ల ప్రకాశ్, ప్రధాన కార్యదర్శిగా మేకల రవీందర్‌రెడ్డిను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ సమక్షంలో అగ్రామ కాంగ్రెస్ నేత వెంకట స్వామి అధ్య క్షతన నూతన కమిటీని ఎన్నికకు గ్రామ కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశములో మెజారిటీ కార్యకర్తల అభీష్ట మేరకే పై ముగ్గురిని ఎన్నుకోవడం జరిగిందని మండల అధ్యక్షుడు తెలిపాడు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు హుస్సేన్,నేతలు తిరుపతిరెడ్డి, రాకేష్ రెడ్డి,సతీష్, మార్కెట్ డైరెక్టర్ రషీద్,శ్రీపతిరెడ్డి నేతలు మధుకర్ రెడ్డి ,మధుకర్,ఉపేందర్ రెడ్డి, గాజులశ్రీనివాస్,మల్లారెడ్డి,సంపత్ రెడ్డి నసీరుద్దీన్ తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రేపటి 'జైల్ భరో' కార్యక్రమానికి కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రేపు జరిగే జైలు బారో కార్యక్రమానికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ మద్దతిస్తుందని జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరు కిషోర్ తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాల్లో ప్రభుత్వ రంగా సంస్థలను ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి కార్మికులకు వ్యవసాయ కార్మికులకు రైతంగానికి తీవ్రమైన నష్టం చేస్తుందని పేర్కొన్నారు. 2004వ సంవత్సరంలో ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి వీబీజీ రామ్ గా పేరు మార్చు అందులో కేంద్ర ప్రభుత్వం 60 శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు ఇవ్వాలని చట్టం తీసుకువచ్చి ఉపాధి హామీ పథకాన్ని పేద ప్రజలకు అందకుండా కుట్ర చేస్తుందని, అదే విధంగా రైతాంగానికి కనీసం మద్దతు ధర ఇవ్వకుండా రైతు వ్యతిరేక కట్టాలని తీసుకొస్తూ రైతాంగాన్ని తీవ్ర నష్టం చేసే విధంగా చేస్తుందని కార్మికులకు వారి హక్కులను కాలరాస్తూ 29 చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా విభజించి కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చే విధంగా చట్టాలను తీసుకొచ్చి వారి హక్కులను ప్రజా సంఘాలు, దళిత సంఘాలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఆదివాసీలను అడవికి దూరం చేసే కుట్ర

ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఆదివాసీలను వారి జీవనాధారమైన అడవికి దూరం చేసే విధానాలను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తోందని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ ఆరోపించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం గోదావరిఖనిలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఆదివాసీల హక్కులను పరిరక్షించడంతో పాటు రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడిచినా ఆదివాసీ సమాజం ఇప్పటికీ భూమి, అటవీ హక్కులు, విద్య, వైద్యం, ఉపాధి, తాగునీరు, రహదారులు తదితర సమస్యలను ఎదుర్కొంటోందని శ్రీనివాస్ పేర్కొన్నారు. అభివృద్ధి పేరుతో గనులు, పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం ఆదివాసీల భూములను సేకరించడం వల్ల అనేక కుటుంబాలు తమ జీవనాధారాన్ని కోల్పోతున్నాయని అన్నారు. ఆదివాసీల సంప్రదాయ హక్కులను గుర్తించి అటవీ హక్కుల చట్టం-2006ను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు.



హుజూరాబాద్ వార్త

జమ్మికుంట బిసి హాస్టల్ దుస్థితి

నూతన ఇంటిగ్రేటెడ్ భవనం నిర్మించాలని సిపిఎం డిమాండ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



జమ్మికుంట మండల కేంద్రంలోని బిసి బాలుర వసతి గృహం శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారని, వెంటనే బాలుర హైస్కూల్ ఆవరణలో నూతన ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో నాయకులు ఈ హాస్టల్‌ను సందర్శించి అక్కడి దయనీయ పరిస్థితులను పరిశీలించారు. యాభై ఏళ్ల క్రితం నిర్మించిన ఈ భవనం గోడలు, స్లాబ్ పెచ్చులూడి పడుతున్నాయని, వర్షం వస్తే పైకప్పు కురుస్తూ నీరంతా గదుల్లోకే వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం తలుపులు కూడా లేని గదులలో విద్యార్థులు తమ బట్టలనే అడ్డుగా పెట్టుకుని ఉంటున్నారని, 56 మందికి కేవలం రెండే బాత్‌రూమ్‌లు పనిచేస్తుండటంతో విద్యార్థులు ఆరుబయటే స్నానాలు చేయాల్సి వస్తోందని అన్నారు. ఇంత ప్రమాదకరంగా ఉన్న హాస్టల్ పట్ల స్థానిక ఎమ్మెల్యే, జిల్లా అధికారులు నిరక్ష్యం వహించడం సిగ్గుచేటని, ప్రమాదాలు జరిగాక సమీక్షలు చేయడం కాకుండా వెంటనే యుద్ధప్రాతిపదికన విద్యార్థులను సురక్షితమైన మరో భవనంలోకి మార్చాలని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తాత్కాలిక మరమ్మత్తుల పేరుతో నిధులు వృథా చేయకుండా, రాజకీయాలను పక్కనపెట్టి బాలుర హైస్కూల్ పక్కనున్న ఖాళీ స్థలంలో కొత్త భవనాన్ని నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కొప్పుల శంకర్, జమ్మికుంట మండల కార్యదర్శి జక్కుల రమేష్ యాదవ్, నాయకులు దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, రావుల ఓదెలు, శ్రీనివాస్, మహేష్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

బిజిగీరి షరీఫ్ దర్గా పూర్తిస్థాయి నూతన కమిటీ నియామకం

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా ఆలై దర్గా కమిటీ అధ్యక్షుడిగా మహమ్మద్ తౌఫిక్ హుస్సేన్ కు గత నెల 12వ తేదీనాడు దర్గా ముజావర్లు ఎన్నుకోగా ఆదివారం పూర్తిస్థాయి దర్గా కమిటీని ఎన్నుకున్నారు.దర్గా కమిటీ ఉపాధ్యక్షుడిగా మొహమ్మద్ అబ్దుల్ కరీం, కార్యదర్శిగా మొహమ్మద్ ఇమ్రాన్ హుస్సేన్, కోశాధికారిగా మహమ్మద్ సర్వర్,సంయుక్త కార్యదర్శిగా మొహమ్మద్ నయీముద్దీన్, జాఫర్,షా హుస్సేన్,జబ్బార్ సభ్యులుగా మొహమ్మద్ అల్తాఫ్ ఇమ్రాన్, ఫరీద్ బాబా,సల్మాన్,జలీల్,అలీ షరీఫ్,తాజ్,మసూద్, సమీర్,సర్వర్, గౌస్,ఖాజా పాషా, అక్రమ్ అబ్దుల్ అశు పూర్తిస్థాయి కమిటీని నేడు నియమించినట్లు ఈ కమిటీ మూడేళ్ల పాటు ఉంటుందని దర్గా ముత్తవల్లి మొహమ్మద్ అక్బర్‌అలీ,దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫీక్ హుస్సేన్ తెలిపారు.ఈ సందర్భంగా దర్గా ముతవల్లి మొహమ్మద్ అక్బర్ అలీ మాట్లాడుతూ దర్గాకు వచ్చే భక్తులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు దర్గా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని నిరంతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన నూతన కమిటీకి పిలుపునిచ్చారు.



ఆదివాసీల హక్కులను పరిరక్షించాలి

పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి

పెద్దపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఆదివాసీల హక్కులను పరిరక్షించాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పౌరహక్కుల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్ అధ్యక్షతన పెద్దపల్లి జిల్లా కేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి మాట్లాడుతూ రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన ప్రత్యేక రక్షణలు ఉన్నప్పటికీ వారి భూములు, అడవులు, సహజ వనరులపై దోపిడీ కొనసాగడం ఆందోళనకరమన్నారు. మైనింగ్, పరిశ్రమలు, ప్రాజెక్టులు, రహదారుల పేరుతో ఆదివాసీలను నివాస ప్రాంతాల నుంచి తరలించే చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. 1/70 చట్టాన్ని కఠినంగా అమలు చేసి అక్రమంగా బదలాయించిన గిరిజన భూములను తిరిగి ఇవ్వాలని కోరారు. అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ఉమ్మడి కరీంనగర్



జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్ మాట్లాడుతూ పేసా చట్ట ప్రకారం గ్రామసభల అభిప్రాయానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఉపాధి వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య మాట్లాడుతూ పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి రవి, నారా వినోద్, సత్యనారాయణ, శంకర్, పులిపాక రవీందర్, రాజు, అంజన్న, దస్తగిరి, ఎరుకల రాజన్న, లావణ్య నాగరాజు పాల్గొన్నారు.

మారుపేర్లు, విజిలెన్స్ కేసులు పరిష్కరించాలి

న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టీకరణ

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి సంస్థలో మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రామగుండం ఆర్జీ-1 జీఎం కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన దీక్ష మూడో రోజుకు చేరుకుంది. బాధితులు శాంతియుతంగా ఆందోళన కొనసాగిస్తున్నారు. మూడో రోజు నిరసనలో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల కండువాలు వేసుకుని తమ నిరసనను వ్యక్తం చేశారు. తమ సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో మారుపేర్ల సమస్యతో పాటు విజిలెన్స్ విభాగంలో పెండింగ్‌లో ఉన్న కేసుల కారణంగా పలువురు ఉద్యోగులు, బాధితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నిరసనకారులు పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించాలని ఇప్పటికే పలుమార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని తెలిపారు. దీంతో సమస్యల పరిష్కారం కోసం జీఎం కార్యాలయం ఎదుట నిరసన దీక్షకు దిగినట్లు వెల్లడించారు. తమ డిమాండ్లపై సింగరేణి యాజమాన్యం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.మూడో రోజు నిరసన దీక్షకు బీఆర్ఎస్ నాయకులు పూర్తి మద్దతు ప్రకటించారు. పార్టీ నాయకులు కౌశిక్ హరన్, పర్లపల్లి రవి, జీవీ రాజు, కర్క శ్రీనివాస్‌రెడ్డి, నిమ్మరాజుల రవి, కల్వాల సాగర్ తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించారు. బాధితులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిరసనకు సంఘీభావం ప్రకటించారు. మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యలను పరిష్కరించే వరకు బాధితుల పోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని నాయకులు తెలిపారు. సింగరేణి యాజమాన్యం సమస్య తీవ్రతను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఉద్యోగులు, బాధితులు న్యాయం కోసం రోజుల తరబడి నిరసన చేపట్టాల్సిన పరిస్థితి రావడం సరికాదన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను పరిశీలించి అర్హత ఉన్నవారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యను జాప్యం చేయకుండా సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపాలని కోరారు. లక్కా శ్రావణ్‌గౌడ్ అధ్యక్షతన నిరసన దీక్ష శాంతియుతంగా కొనసాగుతోంది. తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే వరకు ఆందోళనను కొనసాగిస్తామని బాధితులు స్పష్టం చేశారు. న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆందోళన శిబిరంలో బాధితులు, బీఆర్ఎస్ నాయకులు, మద్దతుదారులు పాల్గొన్నారు.

జూలపల్లి మండల యూనిఫామ్ సర్వీసెస్

ఆర్థిక సహాయం అందజేత

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ పున్నం మహేష్ ఇటీవల అకాల మరణం చెందడం దురదృష్టకరం.ఈ సందర్భంగా జూలపల్లి మండల యూనిఫామ్ సర్వీసెస్ కుటుంబం తరుపున పున్నం మహేష్, కొడుకు పేరున 50 వేల రూపాయలు పోస్ట్ ఆఫీస్‌లో వేసి,అతని అమ్మ నాన్నలకు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు తీగల అశోక్, శ్రీకాంత్,హెడ్ కానిస్టేబుల్ మల్లెత్తుల మల్లికార్జున్,కానిస్టేబుల్ కాల్వ సతీష్,కోడూరి సురేష్,సంతోష్ లు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం.

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో గోండు గూడెం గ్రామ పంచాయతీలో స్థానిక సర్పంచ్ పురుక దీపకల్పన రాంచందర్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం స్థానిక ఆదివాసులు మరియు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆదివాసి హక్కులు జల్ జంగల్ జమీన్ కొరకు పోరాడి అమరులైన కొము రం భీమ్. రాంజీ గోండ్. బిర్సా ముండా. అంబేద్కర్ నినాదాలతో ర్యాలీ నిర్వహించి కొమరం భీమ్ విగ్రహం కు పూలమాలవేసి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు చిక్రం భీమ్రావు. తొడసం రాజు. ఉప సర్పంచ్ పెంద్రం సీతారాం. వార్డ్ మెంబర్లు పెంద్రం రాకేష్. చాకటి మణిరత్నం. గ్రామ పటేల్ పెంద్రం జలపతి. ఆర్క బీము. హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్. విద్యార్థినులు. ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం యువజన సంఘం మండల అధ్యక్షుడు సొన్నాయి టెంకం శివరామకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా యువతను చైతన్యపరచడంలోకాంగ్రెస్ పార్టీ బలోపేతంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. రాబోయే రోజుల్లో మండలంలో యువత ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతూ, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు.అనంతరం నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేశారుఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బంగారి రమేష్, ఉపసర్పంచ్ సర్పంచ్ గోలి సుధాకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ జిన్న రామచంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ మాదాడ్ సతీష్, లు పాల్గొన్నారు

ప్రజాసేవలో దానం నాగేందర్ కొనసాగాలి

జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శుభాకాంక్షలు

బోనాల జాతరలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే

అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు

గోదావరిఖని,ప్రభాతవార్త:



మాజీ మంత్రి దానం నాగేందర్‌కు రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకున్నారు.దానం నాగేందర్ రాజకీయ, ప్రజా జీవితంలో అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ ప్రస్తావించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ సమాజానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఆయనకు భవిష్యత్తులో మరిన్ని విజయాలు, మంచి ఆరోగ్యం, ఆనందకరమైన జీవితం కలగాలని పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

మరోవైపు హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన పలు బోనాల జాతర కార్యక్రమాల్లో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. బోనాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయాల్లో అమ్మవారికి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతరను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం కోసం అమ్మవారిని వేడుకున్న రాజ్ ఠాకూర్

అమ్మవారి కృపతో తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆకాంక్షించారు. రాష్ట్రంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని, ప్రజలందరికీ మంచి జరగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.బోనాల జాతర సందర్భంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలంతా భక్తిశ్రద్ధలతో పండుగను నిర్వహించుకోవాలని, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతను పెంపొందించుకోవాలని సూచించారు.

చొప్పదండిలో ముగిసిన రాష్ట్రస్థాయి టైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు

- రెండు రోజుల పాటు కొనసాగిన పోటీలు
- రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి భారీగా తరలివచ్చిన క్రీడాకారులు

చొప్పదండి,ప్రభాతవార్త:



ఆగస్టు 8 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు కరీంనగర్ జిల్లా చొప్పదండి మున్సిపల్ పరిధిలోని జి.ఆర్.ఆర్. ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ స్టేట్ 40వ సబ్‌జూనియర్ క్యోరుగి, 14వ సబ్‌జూనియర్ పూమ్సే, 43వ జూనియర్ క్యోరుగి,16వ జూనియర్ పూమ్సే ఇంటర్ డిస్ట్రిక్ట్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ -2026 పోటీలు ఆదివారం ఘనంగా ముగిశాయి. టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలు ఆగస్టు 8,9 తేదీల్లో రెండు రోజుల పాటు కొనసాగాయి. తెలంగాణ రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి 600 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు పోటీలను చొప్పదండి మున్సిపల్ చైర్మన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్మన్ పెరుమాండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు వెంకట్, తిరుపతి, అనూష శ్యామ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ టైక్వాండో వంటి యుద్ధ క్రీడలను అభ్యసించడం ద్వారా విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే వారికి స్పోర్ట్స్ కోటా ద్వారా ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. నేటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతో పాటు క్రీడలు, ముఖ్యంగా ఆత్మరక్షణ కు ఉపయోగపడే టైక్వాండో వంటి యుద్ధ కళల్లో ప్రోత్సహించాలని సూచించారు.ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాలు సాధించే క్రీడాకారులు మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్ లో అక్టోబర్ రెండు మూడు నాలుగు తేదీలలో జాతీయస్థాయిలో నిర్వహించనున్న పోటీల్లో పాల్గొనే అవకాశం పొందనున్నారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు ముట్ట శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ మాస్టర్ కే. శ్రీహరి, ట్రెజరర్ జి. సంతోష్, టెక్నికల్ కమిటీ చైర్మన్ జి. వెంకటస్వామితో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు, కోచ్‌లు, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారని పోటీల నిర్వాహకుడు కరీంనగర్ జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీగాద సంతోష్ తెలిపారు.

మెడికవర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

పట్టణ ప్రజల నుండి విశేష స్పందన

చొప్పదండి,ప్రభాతవార్త:



కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో చొప్పదండి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ వడ్నూరి సరిత-శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం పట్టణ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడంతో పాటు, వ్యాధులను తొలిదశలోనే గుర్తించి సకాలంలో చికిత్స పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ శిబిరంలో కార్డియాలజిస్ట్ డాక్టర్ అనీష్ పబ్బా, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లోకేష్ బీరకాయల, జనరల్ సర్జన్ డాక్టర్ తాహా, డాక్టర్ మోనిక, మమత, అనిల్ తదితర వైద్యులు పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 2డీ ఎకో, ఈసీజీ, బీపీ, షుగర్ తదితర పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, కౌన్సిలర్లు కొట్టె సునీత అశోక్, చిల్ల అర్చన శ్రవణ్, కనమల్ల రాజశేఖర, వడ్నూరి అనూష శ్యామ్, కొత్త సుమలత గంగారెడ్డి, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్, జిట్ట మంగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వమే నిజమైన సేవ

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన లంక దేవయ్య గుండెపోటు తో మృతి చెందడం ఎంతో బాధాకరం. ఆర్థికంగా లేని కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామానికి చెందిన యువకులు ప్రముఖ సామాజికవేత్త తూడి లచ్చన్న కు తెలపడంతో వెంటనే స్పందించిన లచ్చన్న విషాదంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి, వారి కుటుంబ పరిస్థితిని తెలుసుకుని 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.కష్టకాలంలో అండగా నిలిచి, బాధిత కుటుంబానికి భరోసా కల్పించడం మానవత్వానికి నిదర్శనం. విషయం తెలపగానే వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించిన తూడి లచ్చన్న ను గ్రామానికి చెందిన యువకులు అభినందించారు.



పెద్దమ్మ గుడి విగ్రహావిష్కరణ

ఆలయ అభివృద్ధికి ఆర్థిక సహాయం

గంగాధర,ప్రభాతవార్త:



గంగాధర మండలం ఘర్షకుర్తి గ్రామంలో పెద్దమ్మ గుడి ఆవరణలో పోతురాజు విగ్రహావిష్కరణ ఆదివారం జరిగింది. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త తూడి లచ్చన్న పాల్గొని అమ్మవారిని దర్శించుకొని, ఆలయ అభివృద్ధికి తన వంతుగా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని నిర్వాహకులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు లచ్చన్నకు కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ ఎంపీటీసీల ఆత్మీయ సమ్మేళనం

చందుర్తి ,ప్రభాతవార్త:

చందుర్తి మండల పరిషత్ 2014-19 సంవత్సర ఎంపీటీసీ సభ్యులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది.చందుర్తి ఎంపీపీగా పనిచేసిన తిప్పని శ్రీనివాస్.వైస్ ఎంపీపీ రాజేశ్వరరావు ల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి మాజీ ఎంపీటీసీలు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను నెమరవేస్తూ సరదాగా గడిపారు.అప్పుడు ఎంపీటీసీలుగా పనిచేసిన చేలు కల తిరుపతి రుద్రంగి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా. తిప్పని శ్రీనివాస్ సింగిల్ విండో చైర్మన్ గా .బొజ్జ మల్లేశం ఆశీర్వాద్ పల్లె సర్పంచ్ గా గెలుపొందడంతో సన్మానించారు.ఆత్మీయ సమ్మేళనం అనంతరం మాజీ ఎంపీటీసీలు సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమాలో మాజీ ఎంపీపీ తిప్పని శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి అంబటి గంగాధర్,ల మాజీ వైస్ ఎంపీపీ చెన్నమనేని రాజేశ్వరావు చెలుకల తిరుపతి,వట్టేముల కనుకయ్య,మదాసు వేణు,దేవరాజ్,బొజ్జమల్లేశం,నర్సయ్య,శ్రవణ్, పావని, చిన్న రాజవ్వ. మంజుల తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

సామాజిక సేవే మార్గంగా ఎంచుకున్న తూడి లచ్చన్న

ఆర్నకొండలో మడేలయ్య ఆలయం కు పదివేల ఆర్థిక సహాయం

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో రజకుల ఆరాధ్య దైవమైన మడేశేశ్వర స్వామి ఆలయాన్ని సామాజికవేత్త తూడి లచ్చయ్య ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చొప్పదండి నియోజకవర్గం లో సామాజిక సేవే మార్గంగా, నిరుపేదలకు చేయూతను అందించడమే లక్ష్యంగా తన వంతుగా కృషి చేస్తూ అనునిత్యం ప్రజాసేవే కర్తవ్యం గా తూడి లచ్చన్న ముందుకు సాగుతున్నారు.ఈ సందర్భంగా తూడి లచ్చన్న మాట్లాడుతూ దేవాలయాలు ఆధ్యాత్మికతను,ఆయా ప్రాంతాల సంస్కృతికి ప్రతిబింబంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తనవంతు సహకారంగా 10,000 రూపాయల విరాళాన్ని అందజేశారు.ఆలయాల అభివృద్ధికి అండగా నిలుస్తూసమాజ సేవలో ముందుంటూ మానవత్వమే మార్గంగా సాగుతున్న తూడి లచ్చయ్య ను ఆర్నకొండ రజకసంఘం సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్నకొండ రజకసంఘం అధ్యక్ష,కార్యదర్శులతో పాటు సంఘంసభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రామడుగు,ప్రభాతవార్త:



రామడుగు మండల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పరశురామ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు మండల కేంద్రంలో66 వ యువజన కాంగ్రెస్ అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్ లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిడి దిలీప్ కుమార్, బుర్ర శ్రీనివాస్ గౌడ్,పల్లె రామ్ రెడ్డి,సిరికొండ సాయి తేజ, మిల్కీ ,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు జవ్వాజి అజయ్, పూరేళ్ళ రాహుల్,రామ్ ప్రసాద్,శేఖర్,హరిచరన్, శ్రీనివాస్, విజయ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లేశం,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గౌడ యువత కు ఉపాధి కల్పించాలి

- బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్

బోయిన్‌పల్లి,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడ యువతకు ఉపాధి అవకాశాలు వచ్చే విధంగా ప్రత్యేక రుణాలను మంజూరు చేసి వ్యాపార రంగాలలో అభివృద్ధి పరిచేందుకు ముందుకు పోవాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గౌడ యువతకు ప్రత్యేక నీరా సెంటర్లను ప్రతి మండల కేంద్రంలో ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గౌడ నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రత్యేక రుణాలు ప్రభుత్వం అందజేసి ప్రభుత్వం ప్రోత్సాహం అందించి అన్ని రంగాలలో ముందుకు వెళ్లేందుకు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గౌడ సంఘం నాయకులు గణేష్ గౌడ్ రాజు గౌడ్ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

-ఎస్ఐ మోతీరాం నాయక్

రుద్రంగి, ప్రభాతవార్త:

గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగానికి యువత దూరంగా ఉండాలని, గంజాయి జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని రుద్రంగి మండల ఎస్ఐ మోతీరాం నాయక్ అన్నారు. ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలో ప్రజలకు,యువతకు ఎస్ఐ పలు సూచనలు చేశారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని, గంజాయి విక్రయాలు, వినియోగానికి పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే వాహనదారులు తమ బైక్‌లు, ఇతర వాహనాలను రోడ్డుపై లేదా ఇతర ప్రాంతాల్లో నిలిపి ఉంచినపుడు వాటికి తాళం చెవులను వాహనానికే వదిలిపెట్టవద్దని తెలిపారు. వాహనాల్లోనే చాబీలు ఉంచడం వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, వాహనాన్ని ఎక్కడైనా నిలిపిన వెంటనే తాళం వేసుకుని హ్యాండిల్ లాక్ తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. చిన్నపాటి నిరక్ష్యం కారణంగా వాహనాలు చోరీకి గురయ్యే అవకాశం ఉందని, వాహనదారులు అప్రమత్తంగా ఉంటే దొంగతనాలను నివారించవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా మైనర్లు వాహనాలు నడపకూడదని, తల్లిదండ్రులు



వయస్సు నిండని పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, మైనర్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలతో పాటు చట్టపరమైన సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తూ గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం, వాహనాల చోరీలు,మైనర్‌డ్రైవింగ్ వంటి అంశాలపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని తమ దృష్టికి తీసుకురావాలని ఎస్ఐ కోరారు.

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

చందుర్తి: ప్రభాతవార్త:



వరంగల్ జిల్లా కేంద్రంలో భద్రకాళి ఆలయంలో అమ్మవారిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆషాడ మాసం నేపథ్యంలో అమ్మవారు ప్రత్యేక పూజలు అందుకుంటున్న తరుణంలో ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని వేడుకున్నట్టు తెలిపారు. ఆషాడమాసం సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హైదరాబాదులో పలు అమ్మవార్లను దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు నిర్వహించారు.

హై రేంజ్ బుక్ ఆఫ్ రికార్డులో బ్లేస్సీ

కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త:

రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన చిన్నారి ప్రకృతి బ్లేస్సీ హై రేంజ్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇందూర్ స్టేడియంలో నిర్వహించిన వేదికలో హై రేంజ్ వరల్డ్‌రికార్డ్ బ్రాండ్ అంబాసిడర్, గ్రాండ్ మాస్టర్ జయంత్‌రెడ్డి, సీఈవో సుమన్ చేతుల మీదుగా సర్టిఫికెట్‌ను అందుకుంది. పర్యావరణ పరిరక్షణ ప్రకృతి పచ్చదనం జీవకోటి మనుగడ అడవుల సంరక్షణ కోసం చెట్ల క్రింద రాలిన విత్తనాలను సేకరించి వాటిని మట్టితో బంతులుగా తయారు చేసి తండ్రి ప్రకృతి ప్రకాష్‌కుయ సహకారం అందించడంతో ఈ రికార్డును సొంతం చేసుకుంది. అయితే ప్రపంచంలోనే అతి చిన్న వయస్సులో ప్రాణం పోసే ప్రకృతికే



ప్రాణం పోస్తూ, ప్రకృతి సంరక్షణ కోసం సాగుతున్న చిన్నారులలో మొట్టమొదటి చిన్నారిగా ఈ రికార్డును సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా ప్రకృతి బ్లేస్సీ మాట్లాడుతూ చిన్న వయస్సులో గొప్ప అవార్డులు, రికార్డులు రావడం పట్ల చాలా సంతోషంగా ఉందని తెలిపింది. మరింతగా ప్రకృతి సంరక్షణ బాధ్యత పెంచిందని పేర్కొంది. హై రేంజ్ వరల్డ్‌బుక్ ఆఫ్ రికార్డును అందించిన టీంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. అయితే ఇప్పటికే బ్లేస్సీ పద్మశ్రీ వనజీవి రామయ్య హరిత అవార్డును సొంతచేసుకుంది. కాగా బ్లేస్సీ చదువుతున్న బద్దెనపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ, సుద్దాల గ్రామ సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అభినందనలు తెలిపారు.

వీరకుంగ్ ఫూ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్టుల ప్రదానం

- ముఖ్యఅతిథిగా హాజరైన ఇండియన్ గ్రాండ్ మాస్టర్ వీరాచారి

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

వీర కుంగ్‌ఫూ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ఆదివారం బెల్టులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇండియన్ గ్రాండ్ మాస్టర్ వీరాచారి విద్యార్థుల కు బెల్టులను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక



ఏకాగ్రత, క్రమశిక్షణ ఎంతగానో పెరుగుతాయని తెలిపారు. ఆత్మరక్షణకు కుంగ్ ఫూ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గ్రాండ్ మాస్టర్ నేరెళ్ల శ్రీధర్, ఇన్స్ట్రక్టర్లు బాలు, వెంకటేష్, తిరుపతి, విష్ణు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లకి పాలాభిషేకం

- రైతుబాంధవుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్

బోయిన్‌పల్లి,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి,రాష్ట్రనీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి , చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లకు బోయిన్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం లో రైతుల సమగ్ర అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడే వ్యక్తి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి నారాయణపూర్



రిజర్వాయర్ కు రైతుల సంక్షేమం కోసం 20కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన గొప్ప నాయకుడు ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, బోయిన్ పల్లి సర్పంచ్ నల్లమోహన్, కాంగ్రెస్ నాయకులు మెరుపుల జలంధర్,నాగుల వంశీ,కొలుపుల ప్రవీణ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీవాసవి మాత కళ్యాణ మండపం సమీపంలో బైపాస్ రోడ్డు పక్కన నివాసముండే మిట్ట ఓదెలు బంగ్లాపై నుంచి పడి తీవ్ర గాయాలతో కోమాలో ఉన్న ఉండగా, ఆయన కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం పరామర్శించారు. ఓదెలు ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగుల విష్ణుప్రసాద్, యూత్ కాంగ్రెస్ వేములవాడ నియోజక వర్గ అధ్యక్షుడు న్యాత నవీన్ ఉన్నారు.

వైభవోపేతంగా ఆషాడ మాస బోనాల జాతరఉత్సవాలు

- దర్శించుకున్న వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
- వేములవాడ ప్రజలందరినీ చల్లగా చూడాలని వేడుకున్న చైర్మన్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని మహాంకాళి చౌరస్తా బ్రిడ్జీ వద్ద గల శ్రీ ఉజ్జయినీ మహాంకాళి దేవాలయంలో ఆషాడ మాస బోనాల జాతర ఉత్సవాలు వైభవోపేతంగా ప్రారంభం అయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా గుడి వద్ద భక్తులకు ఆదివారం ఉత్సవ విగ్రహాల దర్శనం కల్పించగా, వికాస తరంగిణి వారిచే అమ్మవార్ల పారాయణం, అఖండ భజన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు అమ్మవారి చిత్ర పటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆషాడ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో వేములవాడ ప్రజలందరూ చల్లంగా ఉండాలని వేడుకున్నారు. ఆయన వెంట పట్టణ కౌన్సిలర్ అన్నారపు శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగుల విష్ణుప్రసాద్, ఆలయ కమిటీ నిర్వహకులు పాల్గొన్నారు.

ఈనెల 10న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

సిపిఎం మండల కార్యదర్శి గురి జాల శ్రీధర్

బోయిన్ పల్లి,(ప్రభాతవార్త)

బోయిన్ పల్లి మండలంలోని నర్సింగాపూర్ లో ఈనెల 10న జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉపాధి హామీ కార్మికులను సిపిఎం మండల కార్యదర్శి గురిజాల శ్రీధర్ కరపత్రాలు విడుదల చేసి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు పని దినాలను 200 రోజులకు పెంచాలని రోజువారి కూలీ 600 రూపాయలను పెంచాలని కోరారు. నూతన చట్టాన్ని రద్దుచేసి పాత ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

ముత్తారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శివకుమార్

మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం సమర్పించిన మండల సర్పంచ్‌లు

ముత్తారం, ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ముత్తారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శివకుమార్ కోరారు. ఆదివారం ముత్తారం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచ్‌ల బృందంతో కలిసి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కలిశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎదురవుతున్న పలు రకాల సమస్యలను, అభివృద్ధి పనుల ఆవశ్యకతను మంత్రి దృష్టికి సవివరంగా తీసుకెళ్లారు. అనంతరం ముత్తారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ప్రాథమిక వసతుల కల్పనకు గాను అత్యవసరంగా నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పాఠశాలల్లో మౌలిక వసతులు పెంచడంతో పాటు యువత విద్య, ఉపాధి రంగాల్లో రాణించడానికి కావలసిన సౌకర్యాలను అందుబాటులోకి తేవలసిన అవసరం ఉందన్నారు. దాంతో పాటు గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాలు, తాగునీరు వంటి కనీస మౌలిక సదుపాయాల



ఏర్పాటుకు, నిలిచిపోయిన వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి వీలుగా ప్రత్యేక నిధుల కోటాను కేటాయించాలని విజ్ఞప్తి చేశామన్నారు. గ్రామాల సమగ్ర వికాసానికి, సమతుల్య పురోగతికి గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం తరపున పూర్తిస్థాయి సహకారం అందించాలని, స్థానిక ప్రజల ప్రాథమిక అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టడానికి ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రికి వివరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బియ్యాని శివకుమార్, చొప్పరి సంపత్, గడ్డం రాజేశం, రాజయ్య, మెంగాని సమత తిరుపతి, చిలివేరి జ్యోతి లక్ష్మణ్, బొంతల అన్నపూర్ణ ఉపేందర్, ఇండ్ల కృష్ణవేణి సదానందం, పెగడ తిరుమల కుమార్ తదితరులున్నారు.

ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన మోత్కూరి అవినాష్ గౌడ్

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండల కేంద్రంలోని సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తాలో 66వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ,యువ నాయకులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు రామగిరి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం యువతను ఉద్దేశించి మోత్కూరి అవినాష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో యువత కీలక పాత్ర పోషించాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ యువతకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తి యువత చేతుల్లోనే ఉందని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్య, మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి, ఒరై సదయ్య, సీనియర్ నాయకులు విరవేన రాజా మోళి గౌడ్, టౌన్ యూత్ ప్రెసిడెంట్ కలువల రఘుపతి, టౌన్ ఉపాధ్యక్షులు ఎండి జుబేర్, కల్వచర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేండ్ల కృష్ణమూర్తి, ఉపసర్పంచ్ కస్పా మహేందర్‌యువజన కాంగ్రెస్ నాయకులు బోగే ప్రకాష్, మర్కొండ సంతోష్ గౌడ్, ఎన్ఎస్ యు ఐ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, మోత్కూరి వెంకటేష్ గౌడ్, పడాల ప్రసాద్ గౌడ్, సూరం లక్ష్మణ్, ఆరెల్లి మహేందర్, గెట్టేముక్కుల మల్లేష్ గౌడ్, కన్నూరి శ్రీకాంత్, రమేష్ కన్న, గోనె రాము, పంజాల రాకేష్, ముక్కెర సంజయ్ గౌడ్, కుంట చక్రి, మాటేటి శ్రీనివాస్, రవితేజ, శివ, పవన్ పాల్గొన్నారు.

తెలుగు సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక ఆషాడ మాసం గోరింటాకు

-సంప్రదాయ పరిరక్షణతో పాటు మహిళా సాధికారతే లక్ష్యం

-ఫ్యామిలీ అండ్ ఉమెన్ ఆక్టివిటీ చైర్మన్ లయన్ మర్రి శరణ్య

రామగిరి ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఫ్యామిలీ ఉమెన్ యాక్టివిటీ చైర్మన్ లయన్ మర్రి శరణ్య ఆధ్వర్యంలో ఆషాఢమాసం సందర్భంగా గోరింటాకు పండుగ కార్యక్రమాన్ని ఆదివారం సెంటినరీ కాలనీలోని వారి గృహం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, మహిళా కుటుంబ సభ్యులు, సింగరేణి మహిళ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని గోరింటాకు పెట్టుకుని సాంప్రదాయ ఆచారాలను ఆనందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా లయన్ మర్రి శరణ్య మాట్లాడుతూ, ఆషాఢమాసం గోరింటాకు పండుగ మన తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఆధునిక జీవనశైలిలో మన సంప్రదాయాలను మరచిపోకుండా భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఇటువంటి కార్యక్రమాల ద్వారా మహిళలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి మధ్య ఆత్మీయత, ఐక్యత, స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు మహిళా సాధికారతను ప్రోత్సహించవచ్చని తెలిపారు. మహిళా సాధికారత కేవలం ఆర్థిక స్వావలంబనకే పరిమితం కాదని, మహిళలు తమ ప్రతిభను, ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తపరిచేలా ప్రోత్సహించడం కూడా సాధికారతలో భాగమేనని పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సేవా కార్యక్రమాలతో పాటు కుటుంబ సభ్యులు, మహిళల కోసం ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన లయన్ మర్రి శరణ్యను క్లబ్ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్, చైర్ పర్సన్ పట్నం వసుంధర, మాచర్ల లావణ్య, అనూష,మానస మరియు మహిళా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలంకల్వచర్ల గ్రామానికి చెందిన కన్నూరి దేవయ్య, మంతెన యాదమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి మృతుల పార్థివ దేవాలకు



పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కారాల నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

మంథని వార్త

ముమ్మరంగా కొనసాగుతున్న ఇండస్ట్రియల్ పార్క్ పనులు

రూ.1.10 కోట్లతో ఇండస్ట్రియల్ పార్క్ చుట్టు ఫెన్సింగ్

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధి మేడిపల్లి రామగిరిఖిల్లా శివారులో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణంకు భూసేకరణ పూర్తి కాగా పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రత్నాపూర్ గ్రామానికి చెందిన రైతుల నుండి పట్టా, ప్రభుత్వ భూములు సుమారు 280 ఎకరాలు సేకరించడం జరిగింది. ఈ భూములలో పలు ఇండస్ట్రియల్ ఏర్పాటు చేయాలనీ రాష్ట్ర ఐటి, ఇండస్ట్రియల్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ నెల 03వ తేదీన ఈ ప్రాంతంలో పర్యటించారు. ఈ భూమి చుట్టు ఫెన్సింగ్ నిర్మాణం పనులకు టెండర్లు పూర్తి కాగా పనులు ప్రారంభం అయ్యాయి. రూ.1.10 కోట్లు నిధులు కేటాయించగా హైదరాబాద్ కి చెందిన సివిజన్ కంపెనీ టెండర్లు దక్కించుకుంది. శ్రీరామ్ సాగర్ కాలువ నుంచి పల్లె ప్రకృతి వనం వరకు సుమారు 500 మీటర్లు ఫ్రీ కాస్ట్ వాల్ నిర్మిస్తారు. ఆరు కిలోమీటర్ల చుట్టూ తో 5 వైర్లతో ఫెన్సింగ్ వేస్తారు. నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించటం పట్ల సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు హర్షం వ్యక్తం చేశారు.

మంత్రిని మర్యాపూర్వకంగా కలసి సన్మానించిన నాయకులు

రామగిరి ప్రభాతవార్త



రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును హైదరాబాదులో పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు.హైదరాబాదులోని బంజర హిల్స్ లో నివాముంటున్న మంత్రిని కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో కన్నూరి కరుణాకర్, తాటీ సతీష్ గౌడ్, సిద్ధం రామ్ నారాయణ పటేల్, బిల్ల కృష్ణ నేత తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాదులో ప్రదర్శన ఇస్తున్న ఒగుడోలు కళాకారులు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామం నుండి హైదరాబాదులో జరిగే తెలంగాణ రాష్ట్రంలో అంగరంగ వైభవంగా సంస్కృతి సంప్రదాయాలను ఉట్టిపడేలా ఘనంగా జరుపుకునే ఆషాడ మాస బోనాల పండగ సందర్భంగా జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామం నుండి ఒగ్గు డోలు కళాకారులు హైదరాబాదుకు వెళ్లారు.తమ ఒగ్గుడోలు కళా విన్యాసాలతో పోతరాజులు,డోలు చప్పుల మధ్య నగరవాసులను ఆకట్టుకున్నారు.తెలంగాణ ప్రభుత్వం కళాకారులను గుర్తించి తమకు అన్ని సౌకర్యాలను కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నిట్టు కొమురయ్య,పబ్బాల శంకర్,తిరుపతి,శేఖర్,చంద్రమోళి,బీర స్వామి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలే సమాజానికి మార్గదర్శకంగా ఉపయోగపడతాయని రాఘవపట్నం సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్ పేర్కొన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.. అంబేద్కర్ ఎంతో కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి, దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో అసమానతలను తొలగించి ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, సామాజిక న్యాయం అందించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. అంబేద్కర్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని విద్య, సామాజిక చైతన్యం, సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అంబేద్కర్ స్ఫూర్తితోనే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాం

ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన చెవులమద్ది హరీష్, ఒరగంటి కుమార్ మాట్లాడుతూ.. అంబేద్కర్ చూపిన విద్యా మార్గం, ఆయన ఆలోచనలే తమకు స్ఫూర్తినిచ్చాయని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించామని



పేర్కొన్నారు.ప్రతి ఆదివారం అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల్లో సామాజిక చైతన్యం కల్పిస్తున్న నిర్వాహకులను సర్పంచ్ అభినందించారు. అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలను భావితరాలకు చేరవేయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గంగదేవిపల్లి సర్పంచ్ కోలకాని జలంధర్, న్యాయవాది చిర్ర దిలీప్, చెవులమద్ది మల్లేష్, శాలివాహన సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ తిరుపతి, వార్డు సభ్యులు చెవులమద్ది లలిత మల్లేష్, చెవులమద్ది నర్సయ్య, విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు ఎనగందుల రమేష్, ఓరగంటి కొమరయ్య, రాజలింగు, రాజయ్య, దాసారపు సదానందం తదితరులు పాల్గొన్నారు.

కులమెంతో.. వాటా అంత బహిరంగ సభను విజయవంతం చేయాలి

గొల్లపల్లి, ఆగస్టు 9 (ప్రభాతవార్త):



సామాజిక న్యాయం, రాజ్యాధికార సాధన లక్ష్యంగా ధర్మసమాజ్ పార్టీ మద్దతుతో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 13న జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఎవరి కులమెంతో వాటా అంత బహిరంగ సభను మండల ప్రజలు స్వచ్ఛందంగా విచ్చేసి విజయవంతం చేయాలని జిల్లా జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం గొల్లపల్లి మండల కేంద్రంలో సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ అధ్యక్షుడు మానాల కిషన్ మాట్లాడుతూ కులాల జనాభా ప్రాతిపదికన ఆయా వర్గాలకు తగిన వాటా దక్కినప్పుడే బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తాయని అన్నారు. ఆయా వర్గాలను సామాజికంగా, రాజకీయంగా చైతన్యవంతం చేయడమే బహిరంగ సభ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సభకు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డా. విశారదన్ మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని చెప్పారు. గొల్లపల్లి మండలం నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజారాం, ప్రధాన కార్యదర్శి పడాల శ్రీను, గొల్లపల్లి మండల అధ్యక్షుడు తాడురి శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి బాలే అశోక్, గొల్లపల్లి పట్టణ అధ్యక్షుడు శాతల్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంఘం అధ్యక్షుడిగా జనార్దన్

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల ఫోటో, వీడియో అండ్ మిక్సింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలో ని మున్నూరు కాపు సంఘం భవనంలో జగిత్యాల జిల్లా ఫోటో వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడ్డన్న శ్రీనివాస్, స్టేట్ జాయింట్ సెక్రెటరీ వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా సజ్జనపు జనార్దన్, ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి సంతోష్ గౌడ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా మనోజ్ కుమార్, కోశాధికారిగా నీలం శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మహమ్మద్ ఖాజామియా, ముఖ్య సలహాదారుగా బోడిగే గంగాధర్, గౌరవ అధ్యక్షుడిగా తూర్పాటి రవిలను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జనార్దన్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధితో పాటు ఫోటో, వీడియో గ్రాఫర్ల వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సభ్యుల సంక్షేమం, ఐక్యత, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.



మండలంలోని ఫోటో, వీడియో గ్రాఫర్లందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంఘాన్ని మరింత పటిష్టం చేస్తామని పేర్కొన్నారు.నూతన కార్యవర్గ సభ్యులను సంఘ సభ్యులు పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల అధికారులు బోడిగే గంగాధర్, నీలం శ్రీనివాస్‌తో పాటు మండలంలోని సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాధనా శూరుల విన్యాసాలు

గొల్లపల్లి, ఆగస్టు 9ప్రభాతవార్త:

గొల్లపల్లి మండల కేంద్రంలో పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన సాధనా శూరుల విన్యాసాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.సాధనా శూరులు తెలంగాణకు చెందిన సంప్రదాయ జానపద కళారూపాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందారు. వారి ప్రదర్శనల్లో ఇంద్రజాలం, గారడీ, ఆశ్చర్యకరమైన విన్యాసాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన వివిధ విన్యాసాలను చూసేందుకు మండలంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కళాకారుల ప్రతిభను ఆసక్తిగా తిలకిస్తూ ప్రేక్షకులు కేరింతలు కొట్టారు. సంప్రదాయ కళారూపాలను భావితరాలకు అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పద్మశాలి సేవా సంఘం ప్రతినిధులు



తెలిపారు.సాధనా శూరుల ఇంద్రజాల ప్రదర్శన లో తలపై పొయ్యి వెలిగించడం, కనికట్టు విద్యలు మరియు విభిన్న రకాల ప్రాచీన ప్రదర్శనలతో అలరించారు.అలాగేచొప్పబెండ్ల పల్లకిపై వ్యక్తిని తీసుకువెళ్లడం వంటి విన్యాసాలు చేయటం ద్వారాప్రజల నుంచి మంచి స్పందన లభించడంతో గ్రామ పంచాయతీ ఆవరణ సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో పద్మ శాలి సేవా సంఘం అధ్యక్షులు అంకం భూమయ్య, ప్రధాన కార్యదర్శి చౌటపల్లి తిరుపతి (బట్టల), ఉపాధ్యక్షులు గాజెంగి హనుమన్లు, సహాయ కార్యదర్శి చౌటపల్లి రఘునందన్, కోశాధికారి అంకం లక్ష్మీనారాయణ, పద్మశాలి సేవా సంఘం సభ్యులు, ప్రజలు పాల్గొని ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు.

ధర్మపురి వార్త

పద్మశాలి సంఘం దోమలకుంట అధ్యక్షుడిగా మొండయ్య

పెగడపల్లి, ప్రభాతవార్త:



దోమలకుంట గ్రామ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షుడిగా బత్తిని మొండయ్య, ఉపాధ్యక్షుడిగా అన్నందాసు లచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా అన్నందాసు గంగయ్య, కార్యదర్శిగా బత్తిని గోపాల్, కోశాధికారిగా బత్తిని సత్తయ్య ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను మండల పద్మశాలి సేవా సంఘం నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పద్మశాలి సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు కులబాంధవుల సంక్షేమానికి నూతన కార్యవర్గం నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు గాజుల గంగ మల్లేశం, ఉపాధ్యక్షుడు గాలి పెళ్లి సత్తయ్య, కార్యదర్శి భోగ గంగాధర్, కోశాధికారి భోగ గోపికృష్ణ, యువజన విభాగం అధ్యక్షుడు సాంబారు లక్ష్మీనారాయణతో పాటు పద్మశాలి కుల సభ్యులు పాల్గొన్నారు.

ధర్మపురి ఎస్సైగా సధాకర్

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి నూతన ఎస్సైగా సధాకర్ ఆదివారం తమ బాధ్యతలు స్వీకరించారు.ఇంతకాలం ఎస్సైగా విధులు నిర్వహించిన మహేష్ బదిలీపై వెళ్లగా, జగిత్యాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించిన సధాకర్ బదిలీపై ధర్మపురికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విధి నిర్వహణలో ప్రజలు సహకరించాలని కోరారు.

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త:



యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ధర్మపురి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పం తిరుపతి, ఉపాధ్యక్షులు సార్థ సాయి తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ వేశారు.. రోడ్డు మరిచారు!

●నాలుగేళ్లుగా తారురోడ్డు కోసం ఎదురుచూపులు

●పెగడపల్లి-కరీంనగర్ మార్గంలో ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు

పెగడపల్లి, ప్రభాతవార్త:



నామాపూర్ కాళేశ్వరం లింక్2లో భాగంగా పైప్‌లైన్ నిర్మాణం కోసం తవ్విన రహదారి పునరుద్ధరణకు నోచుకోకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెగడపల్లి నుంచి కరీంనగర్ వెళ్లే ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారిలో నామాపూర్ గ్రామ సమీపంలో పైప్ లైన్ కోసం ప్రధాన రహదారిని త్రవ్వి పైప్‌లైన్ వేసి దాదాపు మూడు నుంచి నాలుగేళ్ల గడుస్తున్నా.. ఇప్పటికీ తారురోడ్డు వేయకపోవడం విమర్శలకు తావిస్తోంది.పైప్‌లైన్ వేసిన ప్రాంతంలో రహదారి మట్టి, కంకరతోనే ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం రహదారి పరిస్థితిని చూస్తే ప్రధాన రహదారిలోని ఒక భాగం పూర్తిస్థాయి తారురోడ్డు లేకుండా ఉండిపోయినట్లు కనిపిస్తోంది. వర్షాలు కురిసిన సమయంలో ఈ ప్రాంతంలో గుంతలు ఏర్పడి రాకపోకలకు మరింత ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు.

●వర్షం వస్తే మరింత ప్రమాదకరం

వర్షం పడినప్పుడు మట్టి కొట్టుకుపోయి రహదారి మరింత అధ్వానంగా మారుతోంది. గుంతలు ఏర్పడటంతో ద్విచక్ర వాహనదారులు, కార్లు, ఆటోలు, ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తాత్కాలికంగా గుంతల్లో మట్టి పోసినా.. వర్షం కురిసిన వెంటనే పరిస్థితి మళ్లీ మొదటికి వస్తోందని స్థానికులు వాపోతున్నారు.

●శాశ్వత పరిష్కారం ఎప్పుడు?

పైప్‌లైన్ పనుల కోసం రహదారిని తవ్వినా తర్వాత తిరిగి రహదారిని పూర్వస్థితికి తీసుకురావాల్సిన బాధ్యత సంబంధిత సంస్థ, కాంట్రాక్టు సంస్థలదేనని స్థానికులు పేర్కొంటున్నారు. అయితే ఇంతకాలం గడిచినా రహదారి పునరుద్ధరణ పనులు పూర్తి కాకపోవడంపై అధికారులు సమాధానం చెప్పాలని వారు కోరుతున్నారు.

●హెచ్చరిక బోర్డులు ఏవి?

ప్రధాన రహదారి కావడంతో నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తుంటాయి. రహదారి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నప్పటికీ వాహనదారులను అప్రమత్తం చేసే స్పష్టమైన హెచ్చరిక బోర్డులు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

●అధికారులు స్పందించాలి

పెగడపల్లి-కరీంనగర్ ప్రధాన రహదారిపై ప్రయాణించే ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్‌అండ్‌బీ అధికారులు, సంబంధిత ప్రాజెక్టు అధికారులు వెంటనే రహదారిని పరిశీలించి శాశ్వతంగా తారురోడ్డు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. పైప్‌లైన్ పనులు పూర్తయినప్పటికీ రహదారి పునరుద్ధరణ ఎందుకు ఇంతకాలం పెండింగ్‌లో ఉందో అధికారులు స్పష్టం చేయాలని, ప్రమాదాలు జరగకముందే చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మూడపల్లిలో హరితహారం చెట్ల నరికివేత

చందుర్తి. ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి వనమహోత్సవం లో మొక్కలను నాటితే విద్యుత్ అధికారులు తూట్లు పొడుస్తున్నారు. నూతనంగా వేస్తున్న విద్యుత్తు తీగలకు అడ్డుగా వస్తున్నాయని పచ్చని చెట్లను విచణారహితంగా నరికివేస్తున్నారు. విద్యుత్ వైర్లను తాకుతున్న కొమ్మలను కాకుండా మొత్తం కొమ్మలను నరుకుతూ మోడుగా మారుస్తున్నారు. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్నాయని, చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలోని కోరుట్లవేములవాడ ప్రధాన రహదారిలో హరితహారం చెట్ల నరికి వేశారు. కరెంట్ తీగలకు అడ్డుగా వస్తున్నాయని పచ్చని చెట్లను విచణారహితంగా నరికివేస్తున్నారు. విద్యుత్ వైర్లను తాకుతున్న కొమ్మలను కాకుండా మొత్తం కొమ్మలను నరుకుతూ మోడుగా మారుస్తున్నారు. గ్రామాలు పచ్చదనంతో ఫరిడవిల్లాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం తెలంగాణకు హరితహారం కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా రహదారులకు ఇరు వైపులా పెద్దఎత్తున మొక్కలను నాటింది. ప్రస్తుతం ఆవి ఏపుగా పెరిగి పచ్చదనంతో పాటు నీడను పంచుతున్నాయి. అయితే మూడపల్లి లో ని కోరుట్ల నుండి వేములవాడ వెళ్లే మార్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం నూతనంగా వేస్తున్న కరెంటు తీగలకు అడ్డుగా వస్తున్నాయని విద్యుత్ శాఖ అధికారులు చెట్లను నరికి వేశారు. అయితే గ్రామాల్లో పొలం గట్ల వద్ద చెట్లను నరికితే గ్రామాల రైతులకు జరిమానా విదిస్తున్న అధికారులకు చెట్ల నరికి వేత కనిపించటం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

మద్యం ఉచితంగా ఇవ్వలేదని వైన్‌షాప్‌లోకి చొరబడి దౌర్జన్యం

■షాప్ గ్రిల్, ఫ్యాన్లు, మద్యం బాటిళ్లు ధ్వంసం

■హత్య చేస్తామని బెదిరింపులు

■పోలీసులకు ఫిర్యాదు చేసిన వైన్‌షాప్ నిర్వాహకుడు

పెద్దపల్లి, ప్రభాతవార్త :





మద్యం ఉచితంగా ఇవ్వలేదన్న కారణంతో ముగ్గురు వ్యక్తులు వైన్‌షాప్‌లోకి అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యానికి పాల్పడటంతో పాటు షాప్ ఆస్తులను ధ్వంసం చేసి, హత్య చేస్తామని బెదిరించిన ఘటన పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని హన్మంతునిపేటలో చోటుచేసుకుంది. వైన్‌షాప్ నిర్వాహకుడు విద్యాసాగర్ పెద్దపల్లి రూరల్ ఎస్సై మధుకర్ కు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. ఈ నెల 8న శనివారం రాత్రి సుమారు 7.30 నుంచి 8 గంటల మధ్య సురభి కిరణ్‌రావు, శ్రీనివాస్‌రావు, పోలసాని సుధాకర్‌రావు అనే ముగ్గురు వ్యక్తులు హన్మంతునిపేటలోని గెజిట్ నంబర్ 12 లక్ష్మీ గణపతి వైన్స్‌లోకి దౌర్జన్యం ప్రవేశించినట్లు పేర్కొన్నారు.అక్రమంగా లోనికి ప్రవేశించిన వారిలో ఒకరికి చెందిన భూమి వైన్స్ వెనుకాల ఉందని, అయితే అందులో వైన్స్‌కు వచ్చే వారు మద్యం సేవిస్తున్నారని చెబుతూ, అందుకు తమకు మద్యం ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేయగా, తాము అందుకు నిరాకరించామని తెలిపారు. దీంతో తనను, సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషిస్తూ హత్య చేస్తామని బెదిరించినట్లు ఫిర్యాదులో తెలిపారు. అంతేగాకుండా షాప్ గ్రిల్‌ను ధ్వంసం చేసి కౌంటర్ లోపలికి చొరబడి మద్యం బాటిళ్లను పగులగొట్టడంతో పాటు సీలింగ్ ఫ్యాన్ రెక్కలను విరగ్గొట్టినట్లు ఆరోపించారు. ఈ ఘటనలో షాప్‌కు భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని విద్యాసాగర్ తెలిపారు. నిందితుల బెదిరింపులతో తాను, తన సిబ్బంది తీవ్ర భయాందోళనలకు గురైనట్లు పేర్కొన్నారు. గతంలో కూడా కిరణ్‌రావు ఇదే విధంగా పలుమార్లు ఇబ్బందులకు గురిచేసినప్పటికీ, అప్పట్లో విషయాన్ని పెద్దది చేయకుండా వదిలేశామని, అయితే ఈసారి ఆస్తి నష్టంతో పాటు ప్రాణహాని కలిగించే విధంగా బెదిరింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్, ఫొటోలు, ఇతర ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, అవసరమైన సమయంలో వాటిని పోలీసులకు అందజేస్తామని విద్యాసాగర్ తెలిపారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిందితులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రూరల్ ఎస్సై మధుకర్ ను కోరారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తనకు, సిబ్బందికి, షాప్‌కు తగిన భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

రైతులకు ప్రత్యామ్నాయ పంటలు పండించాలి

-జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఎలినినో ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, ఈ పరిస్థితుల్లో రైతులు వరి సాగును విస్తరించకుండా తక్కువ నీటి అవసరం కలిగిన ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.వాతావరణ అంచనాల ప్రకారం రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గడంతో పాటు వర్షాల మధ్య సుదీర్ఘ విరామాలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. దీనివల్ల చెరువుల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల మట్టాలు గణనీయంగా తగ్గిపోవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 1,010 చెరువులు ఉండగా ప్రస్తుతం కేవలం 268 చెరువులు మాత్రమే నిండి ఉన్నాయని, ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు మొత్తం సాగు అవసరాలను తీర్చేందుకు సరిపోవని వివరించారు. గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో భూగర్భ జలాల మట్టం ఇప్పటికే సగటున 1.12 మీటర్లు తగ్గిందని, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వర్షపాతం మరింత తగ్గితే భూగర్భ జలాలు ఇంకా దిగజారే అవకాశం ఉందన్నారు



80 వేల ఓట్లకు ముప్పు.. అసలు కథ ఇదే!

-రామగుండంలో ఓటర్ల జాబితా సవరణపై కలకలం

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం నియోజకవర్గంలో దాదాపు 80 వేల ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం ఉందంటూ శాసనసభ్యుడు ఎం.ఎస్. రాజ్‌ఠాకూర్ వ్యక్తం చేసిన ఆందోళన ఇప్పుడు నియోజకవర్గంలో తీవ్ర చర్చకు దారితీస్తోంది. అయితే ఈ సంఖ్యలో ఓట్లు ఇప్పటికే తొలగిపోయాయని భావించడం సరికాదు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా కొందరి పేర్లు పరిశీలనకు రావడం, వివరాలు పూర్తిగా అందకపోవడం, ఇళ్ల వద్ద ఓటర్లు అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతో తాత్కాలికంగా జాబితాలో చోటు కోల్పోయే అవకాశం ఏర్పడటమే ప్రస్తుత ఆందోళనకు కారణం.

అసలు సమస్య ఎక్కడుంది?

రామగుండం పారిశ్రామిక ప్రాంతం కావడంతో ఇక్కడి జనాభా స్వభావం ఇతర నియోజకవర్గాలతో పోలిస్తే భిన్నంగా ఉంటుంది. సింగరేణి, విద్యుత్తు సంస్థలు, ఇతర పరిశ్రమల్లో పనిచేసే ఉద్యోగులు తరచూ బదిలీలకు గురవుతుంటారు. కొందరు పదవీ విరమణ తర్వాత స్వస్థలాలకు వెళ్తారు. మరికొందరు ఉద్యోగం కోసం ఇతర ప్రాంతాలకు తరలిపోతారు.దీంతో ఒకే ఇంట్లో గతంలో నివసించిన వ్యక్తులు ప్రస్తుతం అక్కడ లేకపోవడం, చిరునామాలు మారడం, ఒకే వ్యక్తి పేరు వేర్వేరు ప్రాంతాల్లో ఉండటం, మరణించిన వారి పేర్లు ఇంకా జాబితాలో కొనసాగడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయి.ఇలాంటి వివరాలను గుర్తించి ఓటర్ల జాబితాను సరిచేయడమే ప్రత్యేక సవరణ ప్రక్రియ ప్రధాన ఉద్దేశం.

రాజకీయ ప్రభావం తప్పదా?

రామగుండం నియోజకవర్గంలో దాదాపు 80 వేల ఓట్ల వరకు మార్పులు చోటుచేసుకుంటే అది సాధారణ పరిపాలనా అంశంగా మాత్రమే మిగలదు. ఎన్నికల సమయంలో ఫలితాలపై ప్రభావం చూపగల స్థాయిలోనే ఈ సంఖ్య ఉంటుంది.అయితే ఈ ప్రక్రియను రాజకీయ కోణంలో మాత్రమే చూడటం కూడా సరైంది కాదు. ఓటర్ల జాబితాలో అనర్హుల పేర్లను తొలగించడం ఎంత ముఖ్యమో.. అర్హులైన ఓటర్ల పేర్లను కాపాడటం అంతకంటే ముఖ్యమైన అంశం.ఒకరి పేరు రెండు చోట్ల ఉండకూడదు. మరణించిన వ్యక్తి పేరు కొనసాగకూడదు. నివాసం పూర్తిగా మార్చుకున్న వ్యక్తి పాత చిరునామాలో కొనసాగకూడదు. అదే సమయంలో నిజంగా అక్కడ నివసిస్తున్న అర్హుడైన వ్యక్తి పేరు మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగిపోకూడదు.

ఓటరే అప్రమత్తం కావాలి

ప్రస్తుతం ప్రతి ఓటరు తన పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవడం అత్యంత అవసరం. కుటుంబంలోని ప్రతి ఒక్కరి పేరును కూడా ఒకసారి సరిచూసుకోవాలి.

బిజేపి ప్రజావ్యతిరేక పాలనను వ్యతిరేకించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారధి

గార్ల ఆగష్టు9 ప్రభాతవార్త:



కేంద్రంలోని బిజేపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనను వ్యతిరేకించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారధి కోరారు. బిజేపి ప్రజావ్యతిరేక పాలనను నిరసిస్తూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు మండలంలో మద్దివంచ గ్రామంలో ప్రారంభమైన ప్రజా చైతన్య యాత్రను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రజా చైతన్య యాత్ర కొత్తతండా పులిగుట్ట తండా రాంపురం ముల్కనూరు, నరసింహుల గూడెం, పెద్ద కిష్టాపురం, చిన్నకిష్టాపురం, సీతంపేట, శేరిపురం, మర్రిగూడెం, ముత్తితండాల గుండా సాగింది. ఈ ప్రచార యాత్రలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం గత 12 ఏళ్లుగా దేశాన్ని అధోవతి పాలు చేశాడని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదని ప్రభుత్వ రంగ సంస్థలని కారుచౌకగా ఆదాని అంబానీలు కట్టబెడు తున్నాడని, మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయా యని, విద్యా వైద్యం పేదల నుండి దూరం చేశారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ సిబిఐ ఈడి ఈసి చివరికి కోర్టులను కూడా తన జేబు సమస్యలుగా మార్చుకొని ప్రశ్నించే గొంతుకలను, ప్రతిపక్షా లు లేకుండా చేయాలని చూస్తున్నారని, మరోవైపు నిత్యావసర, గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం ఆధీనంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలన్ని భర్తీ చేయకుండా నిరుద్యోగులతో చెలగాటం ఆడుతున్నారని, దేశంలో నీట్ ప్రశ్నా పత్రాల లీకేజీతో 21మంది విద్యార్థులు మరణించారని, లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతుందని, అదే విధంగా దేశంలో రాముడు పేరి చెప్పి రాజ్యాన్ని ఏలుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సహాయ కార్యదర్శి రాగం రమేష్, కృష్ణమూర్తి, ధూపాటి జనార్ధన్, మేదరమెట్ల గిరిప్రసాద్, భూక్య హరినాయక్, బయ్యారం మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, సింగు రమేష్, మాగం లోకేష్, బోగెల్లి కోటేశ్వరీ, వేంకటనరసమ్మ, సింగు రాజ్యం, ధారవత్ లక్ష్మి, పుల్ సింగ్, మంగీలాల్, శ్రీనివాస్, ఇల్లుటూరి వెంకన్న, బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 66వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ పట్టణ కేంద్రంలో గాంధీ బొమ్మ దగ్గర ఈరోజు 66వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్స వ వేడుకలను నిర్వహించారు. అనంతరం జగిత్యాల జిల్లా యువజన అధ్యక్షులు భీరం రాజేష్ మరియు జిల్లా యువజన నాయకులు మాట్లాడుతూ దేశంలో యువతకు రాజకీయ, సామాజిక రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువజన కాంగ్రెస్ నిరంతరం పోరాడుతోందని తెలిపారు.యువతను చైతన్యవంతం చేస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు.రాబోయే రోజుల్లో జగిత్యాల జిల్లాలో యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీరం రాజేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బలుసు సాయికుమార్, జగిత్యాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్నే భూమరెడ్డి,జగిత్యాల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బొద్దుల శివ కుమార్, కో ఆప్షన్ ఇర్ఫాన్ ,రాయికల్ పట్టణ యూత్ నాయకులు పడిగేల నరసింహ, కొత్తపెల్లి అరవింద్, ఇప్ప శ్రీకాంత్ ,కటకం సాయి,నివాస్, అబ్బాస్, రమేష్,సంజీవ్,కసావేని రాజేష్ ,యువజన కాంగ్రెస్ నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, యువ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దోమల బెడద నివారణకు కౌన్సిలర్ బేబీ రవి ముందడుగు

మరిపెడ, ఆగస్టు 9;(ప్రభాత వార్త)



మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు బీఆర్ఎస్ వార్డు కౌన్సిలర్ బాదావత్ బేబీ రవి ఆధ్వర్యంలో ఆదివారం ఫాగింగ్ నిర్వహించారు. వార్డులోని ప్రధాన వీధులు, మురుగు కాలువలు, నీరు నిలిచే ప్రాంతాల్లో యంత్రాల ద్వారా దోమల నివారణ మందును పిచికారీ చేయించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తు చర్యల్లో భాగంగానే ఫాగింగ్ చేపట్టినట్లు తెలిపారు.కార్యక్రమంలో వార్డు నాయకులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మాజీ ఎంపిపి కిషన్ నాయక్ కు బైక్ ప్రమాదం

బయ్యారం,ప్రభాతవార్త,ఆగస్టు 9



బయ్యారం మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిపి గుగు లోత్ కిషన్ నాయక్ బైక్ ప్రమాదానికి గురైయ్యారు. శనివారం రాత్రి కిషన్ నాయక్ బర్త్ వేడుకలు ముగించుకొని బయ్యారం మెయిన్ రోడ్డులో రోడ్డు క్రాస్ చేస్తుండగా ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనం కిషన్ నాయక్ బైక్ ను బలంగా ఢీకొట్టింది.ఈ ఘటనలో కిషన్ నాయక్ కు ఎడమ చేతికి బలమైన గాయం అవ్వడంతో చికిత్స నిమిత్తం స్థానికులు హుటాహుటిన మహబూబాబాద్ ఆర్డోపెడిక్ హస్పిటల్ కు తరలించారు.అక్కడ వైద్యులు ఆయనకు ప్రథమ చికిత్స నిర్వహించి అబ్జర్వేషన్ ఉంచారన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ ప్రమాదంలో కిషన్ నాయక్ బైక్ ధ్వంసమైంది.ఎదురుగా వచ్చిన వాహనదారుడు నిరక్ష్యంగా డ్రైవ్ చెయ్యడంతో ప్రమాదం జరిగినట్లు సమాచారం.

ఘనంగా బంజారాల పవిత్ర తీజ్ పండుగ

మరిపెడ: ఆగస్టు 9;(ప్రభాత వార్త)



మరిపెడ మండలంలోని బోడ తండాలో బంజారాల పవిత్ర తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారా మహిళలు సంప్రదాయబద్ధంగా తీజ్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీజ్ పండుగ విశిష్టతను, బంజారా సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ వేడుకల్లో సర్పంచ్ బోడ మాంగని శంకర్, వార్డు సభ్యులు బోడ ధర్మ ఇస్లావత్, మాజీ ఉపసర్పంచ్ బోడ బాష తదితరులు పాల్గొని తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ఇలాంటి పండుగలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించాలని వారు పేర్కొన్నారు.

ఆదివాసుల హక్కులను కాపాడుకుందాం

గార్ల ఆగష్టు9 ప్రభాతవార్త:

ఆదివాసి హక్కులకై కొమరం భీం, బీరుసు ముండ పోరాటా లను ఆదర్శంగా తీసుకోని ఉద్యమించాలని ఆలిండియా ట్రైబల్ ఫోరం ఏఐటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు జీ సక్రు, జడ సత్యనారాయణ లు అన్నారు. ప్రపంచ ఆదివాసుల దినోత్సవం సందర్భంగా స్థానిక కొమరం భీమ్ విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు జల్ జంగల్ జమీన్ హమారా నినాదంతో పోరాటాలు కొనసాగించి హక్కులను సాధించుకోవడం జరిగిందని న్నారు. 1/70 చట్టం పిసా చట్టం 2006 అటవీ హక్కుల చట్టం లాంటి వాటిని సాధించుకోగా నేడు మోడీ ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కి అటవీ హక్కుల సంరక్షణ నియమాలు 2022 పేరుతో చట్టాన్ని తీసుకొచ్చి అడవి అటవీ సంపదపై ఆదివాసులకు హక్కులు లేకుండా కార్పొరేట్ శక్తులకు అడవిని అడవిలో ఉన్న సంపదలను దోచుపెడుతు న్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులు ఖనిజ సంపదను దోచుకోవడానికి అనుమతులు ఇస్తూ అడవిని ధ్వంసం చేస్తున్నారని, ప్రశ్నిస్తే నక్సలైట్లుగా ఎదురు తిరుగుతే ఎన్కౌంటర్లు చేస్తున్నారని ఆరోపిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. నాటి పోరాట స్ఫూర్తితో ఆదివాసుల హక్కులను కాపాడుకుందాం. అడవిని దోచుకుంటున్న కార్పొరేట్ శక్తులను తరిమికొడదాం అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల నాయకులు సూత్రవు మనోహర్, మానియా, జి మాధవరావు, తాళ్లూరి లక్ష్మీ నరసయ్య, పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకురాలు జడ ఐలమ్మ, శ్రీను



ఆదివాసి హక్కులకై ఉద్యమిద్దాం

మహబూబాబాద్ టౌన్,ఆగష్టు 9,ప్రభాత వార్త :

ఆదివాసి హక్కులకై కొమరం భీమ్ స్ఫూర్తితో ఉద్యమించాలని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఏఐటిఎఫ్) జాతీయ కమిటీ సభ్యులు కామ్రేడ్ గుగులోత్ శక్రు పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని కొమరం భీమ్ విగ్రహం వద్ద ట్రైబల్ ఫోరం ఆధ్వర్యంలో కొమరం భీమ్ విగ్రహంకు పూలమాలవేసి ఘనంగా నివాళి ఆర్పించారు. అనంతరం సక్రు మాట్లాడుతూ నాడు జెల్ జంగల్ జమీన్ హమారా నినాదంతో పోరాటాలు కొనసాగించి హక్కులను సాధించుకోవడం జరిగిందని ఐదవ షెడ్యూల్ 1/70 చట్టం పిసా చట్టం 2006 అటవి హక్కుల చట్టం లాంటి వాటిని సాధించుకో గా నేడు మోడీ ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కి అటవీ హక్కుల సంరక్షణ నియమాలు 2022 పేరుతో చట్టాన్ని తీసుకొచ్చి అడవి, అటవీ సంపదపై ఆదివాసులకు ఎలాంటి హక్కులు లేకుండా కార్పొరేట్ శక్తులకు అడవిని అడవిలో ఉన్న సంపదను దోచిపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి పోరాట స్ఫూర్తితో ఆదివాసుల హక్కులను కాపాడుకుందామని అడవిని దోచుకుంటున్న కార్పొరేట్ శక్తులను తరిమి కొడదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రైబల్ ఫోరం నాయకులు చింత వెంకన్న, హలావత్ లింగన్న, టిపిజెసి రాష్ట్ర కో కన్వీనర్ మైస శ్రీనివాస్, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్, జిల్లా అధ్యక్షులు సామ పాపయ్య, తెలబోయిన కృష్ణ, ట్రైబల్ ఫోరం నాయకులు బుర్కా దేవేందర్, బంగారు కృష్ణ, వట్టం ఉమేష్, ఉప్పలయ్య, వెంకన్న, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

